# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

అసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 04 నవంబర్ 2024

Digital Edition




## త్వరలో కొత్త విద్యుత్ పాలసీ

ప్రజా గొంతుక డెస్క్ యాదాద్రి పవర్ ప్లాంట్ కు రామగుండం నుండి సరఫరా అయ్యే బొగ్గు గూడ్స్ వ్యాగిన్ కు జెండా ఊపి మంత్రులు ప్రారంభించారు.త్వరలో నూతన ఎనర్జీ పాలసీని తీసుకు వచ్చేందుకు తెలంగాణ సర్కారు సన్నాహాలు చేస్తోంది. నూతన ఎనర్జీ పాలసీతో అన్ని వర్గాలకు ఉపయుక్తంగా ఉండేలా రూపకల్పన జరుగుతోంది. ఇందుకోసం విద్యుత్ రంగంలో నిష్ణాతులు మేధావులు ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈమేరకు తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క క్లారిటీ ఇచ్చారు.నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెంలో 35 వేల కోట్ల రూపాయలతో చేపట్టిన వైటీపీఎస్ సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిలు సందర్శించారు. యాదాద్రి పవర్ ప్లాంట్ కు రామగుండం నుండి సరఫరా అయ్యే బొగ్గు గూడ్స్ వ్యాగిన్ కు జెండా ఊపి మంత్రులు ప్రారంభించారు. ప్లాంట్ ను సందర్శించిన మంత్రులు పవర్ ప్లాంట్ మొదటి యూనిట్ ఆయిల్ సింక్రనైజేషన్ ను మంత్రులు ప్రారంభించారు.ఇప్పటికే రెండవ యూనిట్ను సెప్టెంబర్ 11న సింక్రనైజేషను ప్రారంభించారు. త్వరలో ఎనర్జీ పాలసీని తీసుకు రానున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు. నూతన పాలసీపై అసెంబ్లీలో చర్చిస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఈ నూతన పాలసీని తీసుకువస్తున్నట్లు భట్టి వెల్లడించారు. 2034-35 నాటికి రాష్ట్రంలో 31,809 మెగావాట్ల విద్యుత్ డిమాండ్కు అవకాశం ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దీనికి అనుగుణంగా విద్యుత్ ఉత్పాదకతను పెంచుతామని చెప్పారు

## రెండో రాజధానిగా వరంగల్..

### వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధి చేస్తాం



ప్రజా గొంతుక డెస్క్ వరంగల్‌భద్రకాళి బండ్,భద్రకాళి ఆలయం లో చేపట్టనున్న అభివృద్ధి పనులను జిల్లాఉన్నత అధికారులతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాసరెడ్డిపరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి మాట్లాడుతూ.. వరంగల్ ను రెండో రాజధానిగా అభివృద్ధిచేస్తామని ఆయన వ్యాఖ్యానించారు. అంతేకాకుండా.. దశాబ్దాలకాల మామునూర్ ఎయిర్ పోర్ట్టుఅవాంతరాలుతొలిగిపోయాయని, కేంద్రం అనుమతి ఇస్తే ఎయిర్ పోర్ట్అందుబాటులోకి వస్తోందన్నారు మంత్రి పొంగులేటి. భద్రకాళిఅమ్మవారిని ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామనిఆయన తెలిపారు. మాడ వీధులను త్వరితగతిన పూర్తి చేస్తామనిఆయన పేర్కొన్నారు. భద్రకాళి జలాశయంను తాగు నీటిజలయశంగా మారుస్తామని, భద్రకాళి చెరువు కబ్జా చేసినవారిని పై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. చెరువుపై సర్వే చేయించి నిర్మాణాలను తొలగిస్తామని మంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

## సూపర్ సిక్స్ కాదు సూపర్ చీటింగ్

ప్రజా గొంతుక డెస్క్ మాజీ మంత్రి ఆర్కే రోజా సంచలన వ్యాఖ్యలుచేశారు. రాష్ట్రంలో ఆడపిల్లల్ని రేప్ చేస్తుంటే, తగలపెడుతుంటేముక్కలు ముక్కలుగానరికేస్తుంటే ఎందుకు చంద్రబాబు,హెూంమంత్రి అనితా కేసులు పెట్టడం లేదని ప్రశ్నించారు. వీటిపైపవన్ కల్యాణ్ ఎందుకు నోరు తెరవడం లేదని అడిగారు.చంద్రబాబును ఈ జిల్లా వాడు అని చెప్పుకోవడానికి సిగ్గుపడుతున్నామన్నారు. సూపర్ సిక్స్ కాదు, సూపర్ చీటింగ్‌చేస్తున్నారని విమర్శించారు. జగన్ అన్న మనకు అండగానిలవాలి, తప్పుడు ప్రచారం వల్ల వైసీపీ ఓడిపోయిందన్నారు.చంద్రబాబు



చెప్పిన ఉచితంలో ఉచితం లేదన్నారు. ఇదిఈవీఏం ప్రొడక్షన్ వారి సీబీఎన్ ప్రభుత్వమని ఎద్దేవా చేశారు.రెడ్ బుక్ అంటూ మీ కొడుకు ఏవిధంగా వేధిస్తున్నాడో ప్రజలుచూస్తున్నారన్నారు. చంద్రబాబు పాలనలో పవన్ నోటికి ప్లాస్టర్‌వేసుకున్నాడన్నారు. సంక్షేమ పథకాలు లేవు, విజయవాడనగరాన్ని చంద్రబాబు నీట ముంచేశారని ఆరోపించారు.పులిహెూర పొట్లాలకు 360 కోట్లు ఖర్చు చేసిదోచుకున్నారన్నారని ఆరోపణలు చేశారు. చంద్రబాబు విషప్రచారం వల్లనే ఓటమి చెందామన్నారు. ఈ రాక్షస పాలననుఅంతం చేయాలన్నారు.

## పాదయాత్రనా? పదవుల యాత్రానా?

ప్రజా గొంతుక డెస్క్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై నిజామాబాద్ ఎంపీ అరవింద్ సంచలన వ్యాక్యలు చేశారు. కేటీఆర్ ది పాదయాత్రనా? లేక పదవుల యాత్రానా? అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. నిజామాబాద్ జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రేవంత్ దేవుళ్ళ మీద ఓట్టేసి రైతులను నట్టేటా ముంచాడన్నారు. రూ. 2 లక్షల రుణమాఫీ, 500 బోనస్ హామీ ఏమైంది? అని ప్రశ్నించారు. 6 గ్యారెంటీలు కూడా అమలు చేయలేదన్నారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ కు ఓటకి తప్పదని తెలిపారు. కాంగ్రెస్ కు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కొనుగోలు కేంద్రాలు కూడా తెరవలేని దౌర్భాగ్య స్థితి కాంగ్రెస్ ప్రభుత్వానిది అన్నారు. కాంగ్రెస్ పాలన గాడి తప్పిందని మండిపడ్డారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి వ్యవహార



శైలి సరిగా లేదన్నారు. కులగణన పకడ్బందీగా చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు వెంటనే నిర్వహించాలన్నారు. కేటీఆర్ పాదయాత్ర హాస్యాస్పదం.. కేటీఆర్ పాదయాత్ర చేస్తే చీపుర్లు, చెప్పులతో స్వాగతం పలకండన్నారు. కేటీఆర్ ది పాదయాత్రనా? లేక పదవుల యాత్రానా? స్పష్టం చేయాలన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో హామీలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఎంఐఎం పార్టీ దేశానికి పట్టిన క్యాన్సర్ అన్నారు. వర్ఫ్ బోర్డ్ చట్టం దుర్మార్గపు చట్టమన్నారు. పార్లమెంటు చట్టాలను ఉల్లంగిస్తే ఎంఐఎం పై కఠిన చర్యలకు సిద్ధమని తెలిపారు.

## జమిలి ప్రజాస్వామ్యానికి విరుద్ధం



ప్రజా గొంతుక డెస్క్ దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'జమిలి' ప్రతిపాదనను ప్రముఖ సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ వ్యతిరేకించారు. ఒకే దేశం - ఒకే ఎన్నికను అమలు చేసే ప్రయత్నం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉందని, ఈ చర్యను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. తన పార్టీ జిల్లా ఆఫీస్ బేరర్లు, కార్యవర్గ సభ్యులతో ఆదివారం తొలిసారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీవీకేని సంస్థాగతంగా బలోపేతం చేయడం, ప్రజలకు చేరువయ్యే అంశాలపై ప్రధానంగా చర్చించి 26 తీర్మానాలను ఆమోదించారు. ఈ సందర్భంగా డీఎంకే, భాజపా పాలనపై మండిపడిన విజయ్.. తమిళనాడులో శాంతిభద్రతల అంశంపై విమర్శలు గుప్పించారు. తమిళనాడులో కులగణన చేపట్టాలని కోరిన ఆయన.. పరందూర్ విమానాశ్రయం ప్రాజెక్టును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నిర్దేశిత గడువు నిర్దేశించుకొని క్రమంగా మద్యం దుకాణాలను మూసివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఒక్క సీటు గెలవలే.. వంద సీట్లు ఎలా..



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో నిరంకుశత్వాన్ని తరిమికొట్టి ప్రజలు ప్రజాస్వామ్య పాలనను తెచ్చుకున్నారని భువనగిరి ఎంపీ చామల కిరణ్కుమార్రెడ్డి అన్నారు. హైదరాబాద్ లోని గాంధీభవన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. లోక్సభ ఎన్నికల్లో ఒక్కసీటైనా గెలవని పార్టీ.. వంద సీట్లు ఎలా గెలుస్తుందని ప్రశ్నించారు. ఆర్నెళ్ల క్రితమే భారాస పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారని, లోక్సభ ఎన్నికల్లో ఆ పార్టీకి 16 చోట్ల డిపాజిట్లు కూడా రాలేదన్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఎక్స్లో పోస్టులు పెట్టడం తప్ప.. ప్రజల వద్దకు వెళ్లింది లేదని విమర్శించారు.

# అఘోరి మాత ఆత్మార్పణ కథ సుఖాంతం.

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



రాష్ట్రంలో సంచలనాన్ని రేకెత్తిస్తున్న అఘోరీ మాత ఆత్మార్పణ కథ సుఖాంతం తో పోలీసులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం కుసనపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా గృహ నిర్బంధంలో ఉన్న అఘోరిమాతను పోలీసులు బుధవారం తెల్లవారుజామున క్షేమంగా తెలంగాణ సరిహద్దులు దాటించి మహారాష్ట్రకు తరలించారు. అఘోరి మాత సరిహద్దులు దాటించన పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. కొండగట్టు, వేములవాడ దేవాలయాలను దర్శించుకొని ముత్యాలమ్మ టెంపుల్ కి ఆత్మార్పణ కోసం వెళు తున్న అఘోరి మాతను పోలీసులు సిద్ధిపేటలో ఆధీనంలోకి చేసుకొని పోలీస్ ఎస్కార్ట్ మధ్య నెన్నెల మండలం కుసనపల్లి లోని సొంత ఇంటికి తరలించిన విషయం తెలిసిందే. దీంతో ఒక్కసారిగా రాష్ట్రంలో అఘోరి మాత వ్యవహారం ఉత్కంఠ రేపింది. అఘోరీ మాతను కాపాడేందుకు పోలీసులు కంటికి రెప్పలా ఇంటి వద్ద కాపలా కాశారు.అఘోరి మాతను చూడడానికి ప్రజలకు, మీడియాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఆమె ఇంటి వద్ద గత మూడు రోజులుగా గట్టి పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు. దీంతో ఆమె ఇంటి వద్ద ఉత్కంఠ నెలకొంది. అఘోరి మాత ప్రకటించిన ఆత్మార్పణ నుంచి పోలీసులు ఆమెను కాపాడారు. ఇదే క్రమంలో అఘోరి మాత ఆదేశాల మేరకు ఆమె తల్లిదండ్రులు మీడియా నుంచి ముప్పును నివారించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను కలిసి వేడుకున్నారు. మీడియా ముందుకు రావడం అఘోరీ మాత విముఖత చూపింది. దీంతో గత మూడు రోజులుగా గృహనిర్బంధంలో ఉన్న అఘోరీ మాత ను వారి తల్లిదండ్రులు, అఘోరి మాత ఇష్టాను సారంతో ఆమెను లిఫ్ట్ చేశారు. భారీ పోలీస్ ఎస్కార్ట్ మధ్య మీడియా కంట కనబడకుండా మహారాష్ట్రకు తరలించారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బోనపల్లి రఘుపతిరెడ్డి


ప్రజా గొంతుక ప్రతినిధి : శాయంపేట నవంబర్ 03



హనుమకొండ జిల్లా శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామంలో కాంగ్రెస్ కార్యకర్త తాళ్ల బిక్షపతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశానుసారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి బిక్షపతి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు ప్రమర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు 26 వేల రూపాయలు ఆర్థిక సహాయం వారి కుమారులకు అందజేశారు వీరి వెంట కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు వైద్యులు ఆదిరెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ ఎలమంచి జయపాల్ రెడ్డి, మత్స్యశాఖ కార్యదర్శి మోరే నరేష్ ,నెక్స్ట్ జనరేషన్ యూత్ అధ్యక్షులు మూలగుట్ల సందీప్ రెడ్డి, పోలేపల్లి అశోక్ పిట్టల సంజీవయ్య, కోసరి కట్టన్న ,రాజయ్య బత్తిని కుమారస్వామి, బైగాని రాజు, బోనపల్లి చిన్న రాజిరెడ్డి, మెతుకు సాంబరెడ్డి, మెతుకు ఆదిరెడ్డి, సామంతుల సురేష్ గోగుల రాజిరెడ్డి మాదారం సారయ్య వంగ రాజయ్య మస్కే శ్రీను, తిక్క భద్రయ్య కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




తెలంగాణలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సమాచార సేకరణకు సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రభుత్వం సిద్ధమైన సంగతి తెలిసిందే. నవంబర్ 6 నుంచి 30 వరకు రాష్ట్రవ్యాప్తంగా కులగణన జరగనుంది. ఈ సర్వేతో బీసీల్లో పెనుమార్పులు రాబోతున్నాయని మంత్రులు చెబుతున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ, హైకోర్టు ఉత్తర్వుల మేరకే కులగణన చేస్తున్నామని అంటున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు, ఇతర రంగాల రిజర్వేషన్లపై ఆలోచన చేస్తున్నామని అందుకే కుటుంబ సర్వే చేపట్టినట్లు వెల్లడిస్తున్నారు. అయితే సర్వే చేసే చేసే ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఏం అడుగుతారు ? ఏం సమాధానం చెప్పాలి ? ఏ పత్రాలు దగ్గర పెట్టుకోవాలని అందరిలో ప్రశ్నలు తలెత్తుతున్నాయి.కుటుంబ సర్వే కోసం మ్మొత్తం 75 ప్రశ్నలను సిద్ధం చేశారు. 56 ప్రధాన, 19 అనుబంధ ప్రశ్నలు ఉంటాయి. పార్ట్-1, పార్ట్-2 కింద ఎనిమిది పేజీల్లో ఎన్యుమరేటర్ సమాచారం పూరిస్తారు. ఇందులో పార్ట్-1లో కుటుంబ యజమాని, సభ్యుల వ్యక్తిగత వివరాలు సేకరిస్తారు. పార్ట్-బి కింద కుటుంబ వివరాలను సేకరిస్తారు. ఇందులో 17 ప్రశ్నల్లో ఏడు ప్రధాన ప్రశ్నలు మిగిలినవి అనుబంధ ప్రశ్నలకు సమాధానాలను రాబట్టనున్నారు. కుటుంబసభ్యుల పేర్లు, మతం, కులం, వయసు, మాతృభాష, రేషన్ కార్డు, మొబైల్ నంబర్, విద్య, ఉద్యోగం, వృత్తి, ఆదాయం, ఇల్లు, భూములు, రిజర్వేషన్ ప్రయోజనాలు, వలసలు, ఐదేళ్ల నుంచి తీసుకున్న బ్యాంకు లోన్ల గురించి ఇన్ఫర్మేషన్ అడుగుతారు. అప్పులు ఎందుకు తీసుకున్నారు. ఎక్కడ నుంచి రుణం పొందారు. ఏదైనా వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల్లో పాల్గొంటే ఆ వివరాలు సైతం తీసుకుంటారు.

# శంషాబాద్ 8వ వార్డులో విద్యుత్ సమస్యల పరిష్కారం కోరుతూ









ఎస్సికి వినతి పత్రం అందజేసిన యువ నాయకులు తోకల మురళీకృష్ణ

ముఖ్యమైన సమస్యలు-:




1. దస్తగిరి ఇంటి దగ్గర ఉన్న విరిగిన కరెంటు స్తంభాన్ని మార్చాలి.
2. బృందావన్ టౌన్ షిప్ లో కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు అవసరం.
3. రోడ్డు మీద అడ్డంగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్‌ను తీసివేయాలి.
4. ఎనిమిదో వార్డులో నూతనంగా పది కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయాలి.
5. ఎనిమిదో వార్డులో వోల్టేజ్ సమస్యను త్వరగా పరిష్కరించాలి.

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో

శంషాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డులో ప్రజలు తీవ్ర విద్యుత్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో, ఆదివారం విద్యుత్ ఎస్‌ఈ, డిఈ, ఏఈ గారికి విద్యుత్ సమస్యల గురించి చర్చించిన యువ నాయకులు, ముఖ్యంగా తోకల మురళీకృష్ణ, పలు సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. మురళీకృష్ణ మాట్లాడుతూ, వోల్టేజ్ తేడాల కారణంగా రిఫ్రిజిరేటర్లు వంటి పరికరాలు దెబ్బతింటున్నాయని, విద్యుత్ తీగలు నివాసాలకు అతి దగ్గరగా ఉండటం వలన ప్రాణపాయ పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. ప్రత్యేకంగా, పోచమ్మ బస్తిలోని దస్తగిరి ఇంటి దగ్గర ఉన్న కరెంటు పోల్ విరిగిపోయి ఎప్పుడు పడుతుందో తెలియని పరిస్థితి ఏర్పడిందని, ఇది ప్రమాదానికి దారితీయవచ్చు.అదే విధంగా, పోచమ్మ బస్తీ, సంజయ్ వాడ, మొయిన్ మల్ల, బృందావన్ టౌన్ షిప్ మరియు ఇతర ప్రాంతాల్లో వోల్టేజ్ సమస్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సంజయ్ వాడలో ఉన్న పురాతన విద్యుత్ వైర్లు లోవల్టేజ్ సమస్యలకు దారితీయవుతున్నాయి. అందుకే నూతన వైరింగ్ ఏర్పాటు చేయాలని కోరారు.మురళీకృష్ణ ఎనిమిదో వార్డులో 10 కొత్త కరెంటు పోల్లు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా, శంషాబాద్ బస్ స్టాప్ నుండి ఓల్డ్ పీఎస్ వెళ్ళే రహదారిలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ ప్రమాదకర స్థితిలో ఉందని వివరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఈ ట్రాన్స్ ఫార్మర్‌ను రహదారి నుండి పక్కకు మార్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ విద్యుత్ సమస్యలను త్వరగా పరిష్కరించాలని విద్యుత్ అధికారులను కోరడం జరిగింది.

# వచ్చే ఎన్నికల్లో రేవంత్ సారథ్యం లో మళ్లీ వంద సీట్లతో అధికారంలోకి వస్తాం

మహేశ్వర్ రెడ్డి చిలుక జోస్యం మానుకో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పదవీ వియోగం ఉందని బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చిలక జోష్యం చెప్పడం మానుకోవాలని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు హితవుపలికారు. ఐబీ స్థలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడారు. మహేశ్వర్ రెడ్డి బీజేపీలో చేరిన తర్వాత జ్యోతిష్యం నేర్చుకున్నాడు కావచ్చని ఎద్దేవాచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యం లో అధికారంలోకి వచ్చాము మళ్లీ జరిగే ఎన్నికల్లో కూడా రేవంత్ నాయకత్వంలోనే 100 సీట్లతో అధికారంలోకి వస్తామని స్పష్టం చేశారు. బీజేపీ అధికారంలోకి రావడం అనేది అసంభవమని ,బీఆరెస్ దుకాణం మూత పడిందని తెలిపారు. కాంగ్రెస్ లో అంతర్గత విభేదాలు కుటుంబ సమస్యలులాంటివన్నారు. ప్రజలను మంచిర్యాల లో 300 కోట్ల వ్యయంతో 650 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పనులు ఈనెలాఖరులో ఆరంభం అవుతాయని పేర్కొన్నారు. 255 కోట్లతో కరకట్ట నిర్మాణం పనులు కూడా మొదలవుతాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం నిర్ధేశిత గడువులో పూర్తి చేసి తీరుతానని స్పష్టం చేశారు. ఒకవేళ సకాలంలో నిర్మాణం జరిగితే ప్రతిపక్షాల నేతలు రాజకీయ సన్యాసం తీసుకుంటారా అని ప్రశ్నించారు. ఆసుపత్రి నిర్మాణంపై పెదవి విరుస్తున్న విపక్షాలకు అభివృద్ధి తో బుద్ధి చెబుతానని అన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కోలేక బీజేపీ, బీఆరెస్ రెండు పార్టీలు ఏకమయ్యాయని విమర్శించారు. రెండు పార్టీలు ఒక్కటవ్వలేదని కాణిపాకం గణపతి ఆలయంలో ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. మంచిర్యాల నియోజకవర్గ ములో పంచాయతీ రాజ్ శాఖ , ఆర్ అండ్ బీ ద్వారా రహదారుల నిర్మాణంకు 70 కోట్లు మంజూరు చేయించనున్నట్లు తెలిపారు. రైతు భరోసా పై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. కొన్ని సవరణలు చేయడం వల్ల జాప్యం జరిగిందని వివరణ ఇచ్చారు. ఈసమావేశంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందాలి.

వంద శాతం గర్భిణీల నమోదు చేయాలి. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి.
మందులు అందుబాటులో ఉండాలి టీం ఎప్పటికప్పుడు టెస్ట్ లను చేయాలి. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి):





వైద్య శాఖ కు సంబందించిన అన్ని అంశాలలో వంద శాతం పురోగతి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు,ఆదివారం మెదక్ జిల్లా మనోరా బాద్ మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు,ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి సమయపాలన పాటించాలని, అన్ని సబ్ సెంటర్ , %జూష్ట్రష% , జిల్లా ఆసుపత్రిలో ప్రజల కు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు,రోజుకి రెండు %జూష్ట్రష% ల వైద్య అధికారులతో, %ూచీవీ%, ఆశ లతో గర్భిణీ నమోదు తదితర అంశాల లో మెరుగైన సేవలు అందేలా సమీక్షించాలని అన్నారు.అలాగే %జూష్ట్రష% వైద్య అధికారులు సబ్ సెంటర్ సిబ్బంది తో రివ్యూ చేసుకోవాలన్నారు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల మీద ప్రత్యేక దృష్టి పెట్టి వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు,అంగన్వాడీ,ప్రభుత్వ పాఠశాల లో 1 సంవత్సరం నుండి 15 సంవత్సరాలు గల విద్యార్థులను టీం క్షుణ్ణంగా పరిశీలించి... వారి ఆరోగ్య పరిస్థితుల పైన నివేదిక సమర్పించాలన్నారు,ప్రభుత్వ ఆసుపత్రి లోనే సాధారణ ప్రసవాలు జరగాలని....ప్రయివేట్ ఆసుపత్రి లో అధిక సంఖ్య లో సి సెక్షన్ లు జరుగుతున్నాయని... దీని మీద వైద్య శాఖ అధికారులు ధ్రుష్టి పెట్టాలన్నారు,ప్రైవేట్ గైనకాలజిస్ట్ డాక్టర్స్ , సిబ్బంది కి ప్రసూతి సేవలపై %ాతీఱవఅ్‌ఱశీఅ% ఇచ్చి సాధారణ ప్రసవాలు చేసేలా అవగాహన కల్పించాలన్నారు సబ్ సెంటర్ , %జూష్ట్రష% లా వారీగా వైద్య సేవలు మెరుగు పడాలన్నారు,వచ్చే నెల 5 వ తేదీ వరకు 100% శాతం %చీజణ% స్క్రీనింగ్ సేవలు పూర్తి చేయ్యాలన్నారువాహనాలకు %ఉూ% ట్రాకింగ్ అమలు చేయాలన్నారు,ప్రతి పీహెచ్సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలన్నారు,ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గోడపత్రికల ఆవిష్కరణ

ప్రజా గొంతుక న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు నవంబర్ 5 నుండి 11 వరకు విద్యార్థి అమరవీరుల సంస్మరణ సభలను ప్రతి విద్యాలయంలో ఘనంగా నిర్వహించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యవర్గం ముద్రించిన గోడపత్రికలను ఇల్లందు పట్టణంలోని కరెంట్ ఆఫీస్ సెంటర్లో ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జె గణేష్ మాట్లాడారు. శాస్త్ర విద్య సాధనకై, సమసమాజ స్థాపన కొరకు, నూతన ప్రజాస్వామిక విప్లవంలో తమ వంతు భాగస్వామ్యం అవుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం కై పోరాటాల నిర్వహిస్తున్నా క్రమంలో మతోన్మాదుల చేతిలో, రౌడిల, గుండల దాడిలో, రాజ్యహింసలో ఎందరో విద్యార్థులు అమరులు అయ్యారు. విద్యార్థి ఉద్యమంకై తమ నిండు ప్రాణాలను త్యాగం చేస్తూ ఉద్యమాలను మరింత ఉధృతం చేశారు. నేడు విద్యారంగంలో కనీస మౌలిక మార్పులు జరిగాయి అంటే అది విద్యార్థి అమరుల త్యాగ ఫలితమే. అవకాశవాద, సంస్కరణ వాద విధానాలను వ్యతిరేకిస్తూ విద్యార్థులను ఐక్యం చేస్తూ కొనసాగుతున్న విప్లవ విద్యార్థి సంఘం పిడిఎస్యు అమరుల త్యాగాలను కీర్తిస్తూ రాష్ట్ర కార్యవర్గ పిలుపుమేరకు జిల్లాలోని ప్రతి విద్యాలయాల్లో విద్యార్థుల సంస్మరణ సభలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు,సాయి,పవన్,నవీన్,సతోస్, గణేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

## 18 ఏళ్లు నిండినవారు అప్లై చేసుకోవాలి.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 3:

రాష్ట్రంలో కొత్తగా 4,78,838 మంది ఓటర్లు నమోదయాయని సీఈఓ సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈసారి మొత్తం ఎనిమిది లక్షల మంది కొత్త ఓటర్లు నమోదు కావడంతో ఓటర్ల సంఖ్య 3,34,26,323 కు చేరినట్లు తెలిపారు. ఓటర్ల నమోదుకు ఈనెల 9,10 న స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాలలో 9,10 తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 :30 గంటల వరకు బూత్ లెవెల్ ఆఫీసర్లు అందుబాటులో ఉంటారన్నారు. తెలంగాణలో 18 ఏళ్ల నిండిన యువతీ,యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని సీఈఓ సుదర్శన్ రెడ్డి తెలిపారు.

## మెదక్ జిల్లా వ్యాప్తంగా 366 అంగన్వాడి పోస్టు ఖాళీలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 3:

మెదక్ జిల్లాలో 1,076 అంగన్వాడి కేంద్రాలు ఉన్నాయి. ఇందులో1,076 టీచర్లు,1,076 మంది ఆయాలు ఉండాలి. కానీ,1,043 మందు టీచర్లు,796 మంది ఆయాలు పనిచేస్తున్నారు. ఇటీవల మరో 70 మంది అంగన్వాడీ టీచర్లు, ఆయాలు రిటైర్మెంట్ పొందారు. దీంతో అంగన్వాడి కేంద్రాల్లో టీచర్, ఆయా పోస్టులు మొత్తం 366 ఖాళీలు ఏర్పడ్డాయి. ఆయాలు లేని చోట్ల టీచర్లు వంటలు చేస్తూ, పిల్లల అలనా, పాలన చూస్తున్నారు.

## డా.రూపాస్ ఉమెన్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్సీ.

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేట్ లోని బస్ స్టాప్ వద్ద ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన డా.రూపాస్ ఉమెన్ హెల్త్ అండ్ ఫెర్టిలిటీ సెంటర్ ను ప్రారంభించిన మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు. ఈ సందర్భంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వారికి సూచించారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు షామీర్పేట్ హనుమంత్ రావు, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ షామీర్పేట్ రంగయ్య, నాయకులు మాదాస్ నవీన్, అనీల్ రెడ్డి , అరుణ్, నిర్వాహకులు డా.రూపా, డా.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పనిచేస్తాం..

మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్..

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి వివిధ కాలనీలలో సిసిరోడ్లు, డ్రైనేజ్, వీధి దీపాలు తదితర సమస్యల పరిష్కారం కోసం వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం, ఆయా కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యే పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు.

## ఆలయ పునఃనిర్మాణ శంకుస్థాపనకు ఆహ్వాన



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులారామారం పరిధిలోని ప్రకాశం పంతులు నగర్ లో శ్రీశ్రీశ్రీ సంజీవ ఆంజనేయ స్వామి ఆలయంలో 9వ తేదీన జరగబోయే ఆలయ పున:నిర్మాణ శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొనాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి కి ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ కమిటీ సభ్యులు.

## 126 డివిజన్ శివనగర్ 'ఏ' వెల్ఫేర్ అసోసియేషన్ సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కు విజ్ఞప్తి



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ లోని శివనగర్ ఏ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను గాజులరామారం లోని చిత్తరమ్మ దేవాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి పలు సమస్యల గురించి వివరించారు. ఈ విషయం పై స్పందించిన శ్రీశైలం గౌడ్ ప్రజా సమస్యల ఏవైనా వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని కమిటీకి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సాంబశివరావు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షులు సంతోష్ రెడ్డి, సీనియర్ నాయకులు రత్నేశ్వరావు, వి రామకృష్ణ, ట్రెజరర్ నాగరాజు, జాయింట్ సెక్రెటరీ మున్నా, శేఖర్ రెడ్డి, బాలాజీ, మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఐపీఎల్ విజేతలకు బహుమతి అందజేత

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/నవంబర్ 03:-



చిన్నంబావి మండలం అమ్మాయి పల్లి గ్రామంలో దీపావళి పండుగ పాముకాటు సందర్భంగా అమ్మాయి పల్లి గ్రామంలో ఐపిఎల్ క్రికెట్ నిర్వహించడం ఈ పోటీలలో గెలుపొందిన విజేతల టీం ల వారికి బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎక్సైజ్ శాఖ, పర్యాటక శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ముఖ్య అనుచరులు కొల్లాపూర్ నియోజక వర్గం మాజీ మార్కెట్ చైర్మన్ రామచంద్రారెడ్డి, ఉమ్మడి వీపనగండ్ల మండలం మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్, మాజీ మండల అధ్యక్షులు బీచుపల్లి యాదవ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని క్రికెట్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అనారోగ్యంతో భాధపడుతున్న నారాయణ రెడ్డిని పరామర్శించిన కోలన్



కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 128 డివిజన్ భగత్ సింగ్ నగర్ సీనియర్ కాంగ్రెస్ లీడర్ నారాయణ రెడ్డి గత కొన్ని రోజుల కిందట అనారోగ్యనికి గురై మల్లారెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలను హన్మంత్ రెడ్డి హాస్పిటల్ వెళ్లి నారాయణ రెడ్డిని పరామర్శించారు.

## అల్లిపూర్ లో బిజెపి సభ్యత్వ నమోదు ప్రారంభం.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 3 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, అల్లిపూర్ లోని బూత్ నంబర్ 121,122 లో ఆదివారం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపగారి రమేష్ గౌడ్ ప్రారంభించారు. పలువురు కార్యకర్తలకు ఆయన సభ్యత్వాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యత్వాల ఇంచార్జ్ సుదర్శన్, మండల పార్టీ అధ్యక్షులు పెద్దపులి రవి, శివరాములు,తదితరులు పాల్గొన్నారు.

## చండీకమ్మ ఆలయానికి విరాళం అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 03:

మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని చండి గ్రామంలో చండీకమ్మ ఆలయ అవసరాల కోసం ప్రముఖ సంఘ సేవకుడు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 10,000 వేల రూపాయలను చండికమ్మ శ్రేణులకి అందజేయ్యడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యం రెడ్డి,మాజీ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, మాజీ ఉప సర్పంచ్ ఎల్లం, నాయకులు వెంకట్ రెడ్డి, కృష్ణ రెడ్డి శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య, పెద్ద గొట్టిముక్కల మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 03:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,చిన్నగొట్టి ముక్కుల గ్రామంలో వడ్డరి శంకరమ్మ నాగేష్ వాళ్ళ కుమారుడు ప్రమాదవశాస్తు మరణించడం వలన ఆ కుటుంబాన్ని పరామర్శించి నా ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ నరేందర్ బాలమణి గ్రామ శాఖ నజిరుద్దీన్ మాజీ ఎంపీటీసీ దశరథ వీరస్వామి పాపయ్య మణి గౌడ్ శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్ శివంపేట గ్రామ శాఖ ముద్దగాళ్ల లక్ష్మి నరసయ్య, బసంపల్లి రామా గౌడ్, దొడ్లే అశోక్, పైయనం యాదగిరి,కల్లూరి రాజు, పూస బలరాం, గాజుల రవి తదితరులు పాల్గొన్నారు.

## మేఘన్న అభయహస్థం ద్వారా ఆర్థిక సహాయం అందజేత

ప్రజా గొంతుక పెబ్బేర్



పెబ్బేరు మండలం తిప్పాయిపల్లి గ్రామానికి చెందిన తెలుగు మశన్న భార్య తెలుగు పద్మ అనారోగ్యంతో భాధ పడుతూ చనిపోవడం జరిగింది ఈ విషయాన్నివనపర్తి బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి తీసుకుపోగా వారు స్పందించి ఇట్టి విషయాన్ని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తెలియ పరుచుగా వారి కుటుంబానికి తక్షణమే మేఘన్న అభయ హస్తం ద్వారా. %=o%. 5000 అయిదు వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయవలసిందిగా ఆదేశించడం అయినది.ఆర్థిక సహాయాన్ని మండల కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షులు వీరస్వామి నాయుడు చేతుల మీదుగా అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రేస్ నాయకులు గాలెన్న,వెంకటేష్,ఈదన్న, గోపాల్ తెలుగు,వెంకటయ్య, కాంగ్రేస్ పార్టీ, కార్యకర్తలు. తదితరులు పాల్గొనడం జరిగింది.

## క్రికెట్ టోర్నమెంట్ కు 15 వేల విరాళం అందించిన మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా.




శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 3 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం, చండి గ్రామంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా 15వేల విరాళాన్ని అందజేశారు. యువత క్రీడలపై దృష్టి సహకరించాలని సంకల్పంతో తాను క్రీడలను ప్రోత్సహిస్తున్నాన్ని, యువతకు అండగా నిలుస్తానని ఆయన తెలిపారు. యువత క్రీడలపై దృష్టి సహకరించాలని మహేష్ గుప్తా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి రేవంత్ సర్కార్..

అన్నదాతలు అధైర్య పడవద్దు ప్రతి వడ్ల గింజ కొంటాం
ప్రభుత్వ గిట్టుబాటు ధర 2320,సన్నరకానికి 500రూ"లు బోనస్ చెల్లింపు
పరిగి ఎమ్మెల్యే రాంమ్మోహన్ రెడ్డి



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ప్రారంభించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలలో 6గ్యారంటీలలో ఒకటి సన్న రకాల వడ్లకు క్వింటాలకు 500 అదనంగా చెల్లింపు ఇస్తున్నామని అన్నారు.ప్రభుత్వం కలిపించిన గిట్టుబాటు ధర 2,320 రూ "లు.అన్నదాతలు పండించిన వరి ధాన్యాన్ని చివరి ప్రతి గింజ వరకు కొంటామని తెలిపారు.సన్న వడ్లు పండించిన ప్రతి రైతుకు 500 రూపాయలను అదనంగా బోనస్ చెల్లిస్తామని అన్నదాతలు ఎవరు అధైర్య పడకూడదని పేర్కొన్నారు.పదవులు పోయిన బిఆర్ఎస్ నాయకులు అన్నదాతల పై మొసలి కన్నీరు కారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారాలు చేస్తున్నారని అన్నారు.అలాంటి దుష్ప్రచారాలను ఎవరు కూడా నమ్మకూడదని సూచించారు.ప్రతి గ్రామంలో అవసరం ఉన్న మేరకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని స్థానిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే మరికొన్ని సెంటర్లను కూడా ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకువచ్చే అన్నదాతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేలా అధికారులు ఏర్పాటు చేయాలని తెలిపారు.గన్ని బ్యాగులు,ప్లాస్టిక్ కవర్లు అందుబాటులో ఉంచుకోవాలని ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు.కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించిన రైతుల పూర్తి సమాచారాన్ని నమోదు చేసుకోని,డబ్బులు చెల్లింపుల్లోనూ ఎటువంటి జాతీయం లేకుండా ఎప్పటికప్పుడు వివరాలను ఆన్లైన్లో పొందుపరుస్తూ ఉండాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,సొసైటీ చైర్మన్ మొగులయ్య,మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్,మాజీ ఎంపీపీ అంజిలయ్య గౌడ్,కార్యదర్శి గోపాల్ నాయక్,జిల్లా నాయకులు బచ్చిరెడ్డి,స్వామి,బాల్ రెడ్డి,ఎంపీటీసీ ఆనందం,గోవర్ధన్ రెడ్డి,మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు,అధికారులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,అన్నదాతలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాస ఆటోమొబైల్ షాప్ ను సందర్శించిన

డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు.
ప్రజా గొంతుక పెబ్బేర్




పట్టణ కేంద్రంలో శ్రీ శ్రీనివాస ఆటోమొబైల్ కార్ స్పేర్ పార్ట్స్ ను సందర్శించి నిర్వాహకులు పాతపల్లి చంద్రశేఖర్ ను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి అభినందించడం జరిగింది. రాజకీయాలతో పాటు వ్యాపారంగంలో విజయవంతంగా ముందుకు నడవాలని ఆకాంక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్,మాజీ పెబ్బేర్ మార్కెట్ యార్డు చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, రాంపురం సహదేవుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,మాజీ సర్పంచ్ సుగురు రాజశేఖర్ గౌడ్, వెంకటరత్నం నాయుడు, రాజు నాయక్, మార్కెట్ డైరెక్టర్ కృష్ణయ్య, విజయ్ గౌడ్,దేవన్న గౌడ్ తిప్పాయిపల్లి ఎల్లస్వామి నాయుడు, నవీన్ కుమార్ గౌడ్, బొట్టు శ్రీను ,పి అనిల్ నరేష్ జక్కుల సురేష్, ఆనంద్ సాగర్ శ్రీకాంత్ దిశేందర్, టి శివ, హైదరాబాద్ మోటార్స్ హుస్సేన్ బిసన్న రాఘవేంద్ర, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా జిల్లా స్థాయి ఖో ఖో పోటీలు.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



పెద్దపల్లి జిల్లాస్థాయి ఎస్ జి ఎఫ్ ఖో ఖో క్రీడా పోటీలు ఆదివారం సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ పాఠశాలలో ఉత్సాహంగా జరిగాయి. జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్ 17 బాల బాలికల ఖో ఖో పోటీలలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులను సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు,ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ తదితరులు క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలను ప్రారంభించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మీ రాజమల్లు,ఎస్ జి ఎఫ్ జిల్లా కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలన్నారు.సుల్తానాబాద్ పట్టణం క్రీడలకు పుట్టినిల్లు అని, గెల్లు మధుకర్ ఖో ఖో క్రీడలో అంతర్జాతీయస్థాయిలో పాల్గొని మన సుల్తానాబాద్ కు మంచి పేరు తీసుకొచ్చాడని, విద్యార్థులు క్రీడల పై దృష్టి సారించి జిల్లాకు పలు పథకాలు సాధించాలని సూచించారు.మన రాష్ట్రంలో క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని అన్నారు.17 సంవత్సరాల బాలుర విభాగంలో మంథని మొదటి బహుమతి సాధించగా, సుల్తానాబాద్ రెండవ బహుమతి సాధించారు. బాలికల విభాగంలో సుల్తానాబాద్ మొదటి బహుమతి సాధించగా పెద్దపల్లి రెండవ బహుమతి సాధించారు. పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పేట అధ్యక్షులు సురేందర్, కార్యదర్శి దాసరి రమేష్, పాఠశాల ప్రిన్సిపాల్ శౌరెడ్డి, అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్, జోన్ కార్యదర్శులు మాధురి,ఫిజికల్ డైరెక్టర్స్ దాసరి ప్రసాద్,షఫీ,ప్రణయ్, సంధ్య,మాధవి,ఇక్బాల్,ఆజ్జు, ప్రవీణ్,రాకేష్,భాస్కర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఎం పార్టీ జిల్లా మహాసభలను జయప్రదం చెయ్యండి


జిల్లా కార్యదర్శి పి సత్యం
బాలానగర్ ప్రజా గొంతుక




బాలానగర్ లో సీ పీ ఎమ్ పార్టీ ఆఫీసు లో శాఖ కార్యదర్శి ల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా 3వ మహాసభలను జయప్రదం చేయాలని సన్నాహక సమావేశం నిర్వహించార. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి.సత్యం పాల్గొని ఆయన మాట్లాడుతూ....జిల్లా మహాసభలను జయప్రదం చెయ్యడం లో కూకట్పల్లి నియోజవర్గం, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల ప్రజల సహకారం అందించాలని కోరారు. గత 3సం. లలో జరిగిన పోరాటాలు భవిష్యత్ లో జరిపే పోరాటాల తీర్మానాలను ఆమోదిస్తుందని దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు అవలంభిస్తున్నాయని అన్నారు. ముఖ్యంగా మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాలో 5 నియోజకవర్గాలు ఉన్నాయి. ప్రతి నియోజక వర్గం లో 100పడకల ప్రభుత్వ హాస్పిటల్ లను ఏర్పాటు చేయాలని కోరారు.అదేవిధంగా మేడ్చల్ జిల్లాలో ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాలు ఏర్పాట్లు చెయ్యాలని,రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీ లను వెంటనే అమలు చెయ్యాలని,ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు,కొత్త పింఛన్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కృష్ణ రావు,జిల్లా కమిటి సభ్యులు వెంకట్ రామయ్య,ఐలాపురం రాజశేఖర్, కీలుకాని లక్ష్మణ్, ఎం.శంకర్, ఎం. నరేష్, జిల్లా నాయకులు లింగస్వామి, ఏ. విజయ,శివ ప్రసాద్,పి. శంకర్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం చేయాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ ను ఆశ్రయించిన ఎం సందీప్తి

ప్రజా గొంతుక / వికారాబాద్ -





శారీరకంగా మరియు మానసికంగా హింసించడముతో బాధపడుతున్న ఓ మహిళ, ఏం సందీప్తి, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీకి పండితమైనది. ఆమె అత్తమామలు మరియు చిన్నమామలు తనపై అనేక రకాలుగా నష్టాలను కలిగించడంపై నిరసన వ్యక్తం చేస్తూ, అనేక సందర్భాల్లో ఆమెను బ్లేమ్ చేస్తూ కాలయాపన చేస్తున్నారని వెల్లడించింది.వికారాబాద్‌కు చెందిన ఈ మహిళ, రోజుకు తన పిల్లలకు సమాధానం చెప్పలేక మానసికంగా కృంగిపోతున్నానని తెలిపింది. దీంతో, ఆమె శనివారం నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీని ఆశ్రయించింది.సందీప్తి తన పిల్లల పరిస్థితి కూడా బాగోలేదని, అత్తమామలు టీచర్స్ అయినా కనికరం లేకుండా ప్రవర్తిస్తున్నారని చెప్పారు. ఆమె న్యాయం కోసం నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షులు మంగళంపల్లి హుస్సేన్, సీ టీం మరియు మహిళా సంఘాలను, కుటుంబ సభ్యులను కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ట్రెజరర్, మహబూబాబాద్ జిల్లా రామరాజు, యాకయ్య, శ్రీరామ్ నవీన్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపులు సమాజానికి దిక్సూచిగా నిలబడాలి. రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి



మున్నూరు కాపులు సమాజానికి దిక్సూచిగా నిలబడాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. పెద్దపల్లి జిల్లా బందంపల్లిలో ఆదివారం మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింతపండు మహేందర్ ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, మున్నూరు కాపుల్లో విభేదాలు ఉన్నా పార్టీలకు అతీతంగా ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మున్నూరు కాపులు మరింత బలోపేతం చెందాలని ఆకాంక్షించారు. కాపు కులాన్ని పటిష్ఠం చేస్తూ ఇతర కులాల ఆదరణ పొందడం ద్వారా రాజకీయంగా మరింత రానించవచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఇతర కులాలతో కలిసి నడిస్తే బిసిలకు రాజ్యాధికారం సరియైన వాటా దక్కుతుందన్నారు. రాష్ట్రంలో కులాల లెక్క తేల్చేందుకే రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కులగణన సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 80 వేల మంది ఎన్యుమరేటర్లతో సర్వే చేపడుతున్నామని, 50 ప్రశ్నలతో 150 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్ సర్వే చేస్తారని, సర్వేకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. కులగణన తర్వాత బిసిలకు 52 శాతం రిజర్వేషన్లు దక్కే చాన్సు ఉందన్నారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్ 1పరీక్షల్లో 519 పోస్టులకు 33 వేల మంది అభ్యర్థులు హాజరు కాగా 57.11 శాతం బీసీలు ఎంపికయ్యారని గుర్తు చేశారు. ఓసీలు కేవలం 8.9శాతం మాత్రమే ఎంపికయ్యారు అన్నారు. గ్రూప్ 1 పరీక్షలపై జరిగిన రాద్ధాంతం ఒత్తిదేనని తేలిందన్నారు. ఎక్కువ శాతం బీసీలు ఎంపికవ్వడమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. బీసీలకు కాంగ్రెస్ సర్కార్ మేలు చేస్తుందని హామీ ఇచ్చారు. అనంతరం విప్ ఆది శ్రీనివాస్, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధులను సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు. సమావేశంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనమాల ప్రవీణ్ కుమార్, జిల్లా అధ్యక్షులు అనుమాల మహేష్, యువత రాష్ట్ర అద్యక్షులు బండి సంజీవ్, జిల్లా అధ్యక్షులు తొగరి సురేష్, నాయకులు ఎడ్ల రవి, డాక్టర్ రాజ్ కుమార్, అనిల్, కిషన్, బాలకృష్ణ, రాజేందర్, తోట కాంతయ్య, పూదరి కిషన్, దాసరి రాజేశం, కాపు ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ,కాపుల హక్కులను పరి రక్షించుకుందాం,దారులెన్నైనా ఐక్యతతో కలసి కొట్లాడి మున్నూరు కాపు హక్కులను పరిరక్షించుకుందామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. రైతులే దేశానికి వెన్నుముక అని, కేసిఆర్ పాలనలో రైతులకు మేలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఎక్కడ ఎన్నికలు జరిగినా కాపు కులస్థుల గెలుపుకు పార్టీలకతీతంగా పని చేయాలని సూచించారు. కులగనన జరిగి తీరాల్సిందేనని, అపుడే కాపుల లెక్క బలం తేలి రాజ్యాధికారం వైపు అడుగులు పడుతాయాని ఆశాభావం వ్యక్తంచేశారు. పెద్దపల్లి మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతూ రాజకీయంగా కాపులు ఎదగకుండా కొన్ని వర్గాల వారు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కాపులకు పిలుపునిచ్చారు. అగ్రవర్ణ దోపిడిదారులే రాజకీయంగా ఎదుగుతున్న కాపులను అణిచివేసే కుట్రలకు పాల్పడుతున్నాడని మండిపడ్డారు. కాపులు అప్రమత్తంగా ఉండాలని, అగ్రవర్ణ కుట్రలకు బలికావద్దని సూచించారు.

# డైట్ చార్జీలు పెంపుకి హర్షం వ్యక్తం చేసిన దారెల్లి రాకేష్

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



తెలంగాణ రాష్ట్రంలో గల గురుకుల పాఠశాలల నందు డైట్ చార్జీలు పెంచినందుకు గాను మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా చైర్మన్ దారెల్లి రాజేష్ హర్షం వ్యక్తం చేస్తూ.. సంవత్సరం క్రితం రాష్ట్ర ఖజానా లోటు రూ.3 వేల కోట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆర్థిక బాధ్యతలు చేపట్టి ప్రజలపై భారం వేయకుండా ఆదాయం పెంపు. గ్యారంటీల అమలుతోపాటు సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తున్న భట్టి విక్రమార్కగురుకులాలు, వసతి గృహాల్లో చదువుతున్న 7,65,705 మంది విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంపు.ఖజానాపై నెలకు రూ.300 కోట్లు భారం ఉన్నా, పండుగ సందర్భంలో ఉద్యోగులకు 3.64% డీఏ ప్రకటనపూర్వ పాలకుల అప్పులు తీర్చుతూ సంక్షేమం అభివృద్ధికి దోహదపడుతున్న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.

# ప్రణాళికాబద్ధంగా శివారు మున్సిపాలిటీల అభివృద్ధి



ఎమ్మెల్యే కెపి.వివేకానంద్..
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి 19వ వార్డ్ లో ఆదివారం దాదాపు కోటి రూపాయల సీఎస్ఆర్ నిధులతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ... గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని వేలాది కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని, రానున్న రోజుల్లో కూడా శివారు మున్సిపాలిటీలను ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బెంబడి బుచ్చి రెడ్డి, శంభీపూర్ కృష్ణ, మురళీ యాదవ్, సింహపురి కాలనీవాసులు దేవేందర్ రెడ్డి, దశరథ్ రెడ్డి, సందీప్ రెడ్డి, మనీవర్ధన్, రవీంద్ర, సందీప్ రావు, శ్రీనివాసరావు, సత్యనారాయణ రెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

# నాలుగవ తరగతి ఉద్యోగుల
## సమస్యలపై ఎమ్మెల్యే కి వినతి పత్రం



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

పరిషత్ కార్యాలయ ఆవరణంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గీట్ల సుమీత్ అధ్యక్షతన తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు ఉద్యోగ సభ్యులు అందరు హాజరైనారు. అనంతరం అందరు కలిసి మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుని ఉద్యోగుల సమస్య గురించి, మరియు కాలేజీ రోడ్ యందు యూనియన్ స్థలం గురించి వారికి తెలియజేశారు. వారి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తా అని చెప్పడం జరిగిందని యూనియన్ నాయకులు తెలిపారు. మా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు కి నాలుగవ తరగతి ఉద్యోగులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు గీట్ల సుమీత్, సెక్రటరీ గోవర్ధన్, కోశాధికారి శ్రీనివాస్,జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు ఉద్యోగ సభ్యులు పాల్గొన్నారు.

# మంచిర్యాల పట్టణంలో 12 ఎకరాల్లో స్పోర్ట్స్ స్టేడియం

స్థలం పరిశీలించిన ఎమ్మెల్యే, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, మంచిర్యాల జిల్లా కేంద్రాన్ని స్పోర్ట్స్ హబ్ గా మారుస్తా



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా ఆదివారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సాయికుంటలో 14 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 14 ఎకరాల స్థలంలో రెండు ఎకరాలు నర్సింగ్ కాలేజ్ కోసం మిగతా 12 ఎకరాలు ఇండోర్ స్టేడియం నిర్మాణంకు కేటాయిస్తామన్నారు. అందులో ఇండోర్, అవుట్ డోర్ గేమ్స్, స్విమ్మింగ్ పూల్ నిర్మాణం జరుపుతామని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధులు తీసుకువచ్చి క్రీడాభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం శివసేనారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సాహిస్తోందన్నారు. యువకులు చెడు మార్గం పట్టకుండా క్రీడల వైపు మళ్లించేందుకు క్రీడాభి వృద్ధికి పాటుపడుతున్నామని తెలిపారు. మంచిర్యాల ను క్రీడల హబ్ గా మార్చేందుకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన
# ఎమ్మెల్యే సునీత రెడ్డి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 3:

మెదక్ జిల్లా.శివంపేట మండలం, దంతాన్ పల్లి గ్రామంలో ఆదివారం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతా లక్ష్మారెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించారని ఆమె డిమాండ్ చేశారు. రైతులకు ఇలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని సూచించారు. రైతులు పండించిన ధాన్యమును కొనుగోలు కేంద్రాలకు తరలించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, జిల్లా జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, నాయకులు, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పోతారం మృతుల కుటుంబీకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి.



శివంపేట. ప్రజాగొంతుక న్యూస్, నవంబర్ 03:

మెదక్ జిల్లా.మనోహరాబాద్ మండలం పోతారం వద్ద శనివారం రాత్రి జరిగిన అతి ఘోర రోడ్డు ప్రమాదం గురించి తెలుసుకున్న మన నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, స్వయానా వచ్చి వారిని పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని వారికి ప్రగాఢ సానుభూతిని ఇచ్చారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన నలుగురి కుటుంబ సభ్యులకు పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి గారు. ఈ ప్రమాదంలో మృతి చెందిన పోతారం గ్రామానికి చెందినవారు మన్నె ఆంజనేయులు(50) మరదలు లావణ్య(30) లావణ్య కూతుర్లు సహస్ర ( 9) శాన్వి (7) లకు మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, మరియు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాధవరెడ్డి పిఎసిఎస్ చైర్మన్ వెంకటరామ్ రెడ్డి , శివంపేట మాజీ ఎంపిటిసి జంగం విజయ వెంకటేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, నర్సింహారెడ్డి ఘోర రోడ్డు ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబాలకు పరామర్శించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి 10,000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు.

# ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలో అన్నదానం



ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్

అందరికీ సుపరిచితులు మధిర వాస్తవ్యులు. కీర్తిశేషులు బొల్లెద్దు భిక్షం (సెంట్రల్ రైల్వే డిప్యూటీ ఎస్ఎస్) వర్ధంతి సందర్భంగా ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమంలోనీ వృద్ధులకు మతిస్థిమితం కోల్పోయిన మానసిక వికలాంగులకు మహోన్నతమైన అన్నదానం నిర్వహించారు వారి కుటుంబ సభ్యులు ధర్మపత్ని బొల్లెద్దు విజయ కుమారి మరియు కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా బొల్లెద్దు భిక్షం వర్ధంతి సందర్భంగా వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తూ అన్నదానం నిర్వహించిన వారి కుటుంబ సభ్యులు కుమారుడు సంజీవ్ కుమార్ శ్రీజ సంధ్య శ్రుతి మరియు హాసిని అభిషేక్ పాల్ జెస్లిన్ శాన్వి కు ఆర్కే ఫౌండేషన్ అనాధ ఆశ్రమం నిర్వాహకులు దోర్నాల రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు.

## శివ సాయి హోటల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సునీత రెడ్డి, మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా.





శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 3 :

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని వంజరి కొండల్, శివ సాయి హోటల్ మెస్, ప్రారంభించిన నర్సాపూర్ నియోజకవర్గ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి మరియు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా. ముఖ్యఅతిథిగా:- నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో శివంపేట్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజా రమణ గౌడ్ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చంద్ర గౌడ్ మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ జిల్లా కో ఆప్షన్ మన్సూర్,శివంపేట తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, గోమారం తాజా మాజీ సర్పంచ్ లావణ్య మాధవరెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ పద్మ వెంకటేష్, గూడూర్ తాజా మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,జంగం వెంకటేష్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, గూడూర్ యాదయ్య గౌడ్, నరసింహారెడ్డి కల్లూరి వెంకటేష్,బసంపల్లి రామా గౌడ్,ఉప్పల సంతోష్ గుప్తా, ముద్దగాళ్ల లక్ష్మీనరసయ్య శివంపేట మాజీ వార్డ్ సభ్యులు మరియు పీఎంజి యువజన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీల కు అన్నదానం





ప్రజా గొంతుక న్యూస్/ చర్ల మండలం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు ప్రతీ ఆదివారం అన్నదానం 153 వ వారం కార్యక్రమంలో భాగంగా.ముమ్మిడివరం బాలయోగీశ్వరుల జన్మదినోత్సవం పురస్కరించుకుని,అన్నదాతలు రౌతు నర్సింహారావు, సివిల్ కాంట్రాక్టర్, భద్రాచలం వారు చి"అభిశ్రీ జన్మదినోత్సవం పురస్కరించుకుని వారి తల్లిదండ్రులు శ్రీమతి సిద్ధి శేఖర్ రాజేశ్వరి దంపతులు పంపిన వితరణ తో చర్ల లోని గాంధీ బొమ్మ సెంటర్ వద్ద సుమారు 400 మందికి ఉచిత భోజనాలు పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ పేద ప్రజల ఆకలి తీర్చడమనే పుణ్యకార్యంను గత 143 వారాలుగా నెరవేరుస్తున్నామనీ,ఈ మహా సంకల్పానికి సహకరిస్తున్న అన్నదాతలందరికీ శతకోటి వందనాలు తెలియజేసారు.అలాగే ఈ మహత్కార్యానికి ప్రతీ ఒక్కరూ కూడా ముందుకొచ్చి తమ చేయూత నివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు మరియు అన్నదాతల కుటుంబ సభ్యులు తమ సేవలందించారు..

# మృతుని కుటంబానికి ఆర్థిక సాయం



పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం బండ వెలికిచెర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,సొసైటీ మాజీ డైరెక్టర్ తెలుగు పెద్ద నరసింహులు అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి వెంటనే స్పందించి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఆ కుటుంబానికి 9000 వేలు ఆర్థిక సహాయం సొసైటీ చైర్మన్ మొగులయ్య, బక్కరెడ్డి బృందం ద్వారా ఇవ్వడం జరిగింది.అదేవిధంగా మృతుని కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ నుండి అన్నివేళలా మీ కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యం చెప్పినారు.స్వయంగా మృతుని పార్థివ దేహానికి నివాళులు అర్పించి పాడే మోషరు.మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆంజనేయులు,మైపాల్ రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ గోవర్ధన్ రెడ్డి,బాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,తదితరులు ఉన్నారు

# విద్యారంగా అభివృద్ధికి, పట్టబద్దుల సంక్షేమానికి కృషి చేస్తా. వి. నరేందర్ రెడ్డి .

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



రాజకీయాలకతీతంగా సేవకుడిగా పని చేస్తా, ఎమ్మెల్సీగా ఆశీర్వదించండి అండగా ఉంటా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే రాజకీయాలకు అతీతంగా సేవకుడిగా పనిచేస్తానని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో ఆదివారం ప్రైవేట్ లెక్చరర్స్ తో పాటు, ప్రైవేట్ ఉద్యోగులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న నిరుద్యోగ సమస్యలను రూపుమాపాతానని ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు. పట్టబద్దుల అభ్యున్నతే నా ఎజెండాగా ముందుకు పోతానని, ప్రైవేట్ ఉపాధ్యాయు లకు కనీస గౌరవ వేతనం అందేలా కృషి చేస్తానన్నారు. నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పనతో పాటు విద్యారంగా అభివృద్ధికి పట్టబద్దుల సంక్షేమానికి కృషి చేస్తానని స్కాలర్షిప్ బకాయిల విడుదలకు ప్రభుత్వంతో మాట్లాడి ఇప్పిస్తానన్నారు. గతంలో ఎమ్మెల్సీ పదవి కేవలం రాజకీయాలకే వాడుకున్నారే తప్ప పట్టపదులకు ఒరిగిందేమీ లేదన్నారు. పనికి తగ్గ వేతనం తో పాటు హెల్త్ కార్డులు, మినిమం బేసిక్ శాలరీ అమలుకు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అండగా నిలిచి ఆశీర్వదించండి విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లే పట్టబద్దుల సంక్షేమానికి ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రైవేట్ లెక్చరర్స్ ఉద్యోగులు నరేందర్ రెడ్డి కి మద్దతు పలికారు. అనంతరం ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి మునిందర్, తానిపర్తి తిరుపతిరావు, జిల్లా ప్రైవేట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముల కిరణ్, కాసర్ల మధుసూదన్ రెడ్డి, కందుల సునీల్, ముత్యం నరేష్, మద్దెల రామకృష్ణ, ఎంబడి దేవేందర్, అంజి, సంతోష్, తదితరులున్నారు

# ఉత్సాహంతంగా మధిరసిపిఎం పార్టీ పట్టణ మహాసభ.

మధిర సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శిగా పడకంటి మురళి

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



మధిర పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మధిర పట్టణ 8వ మహాసభ మడిపల్లి గ్రామంలో ఉత్సాహవంతంగా జరిగింది. ఈ మహాసభకు జెండా ఆవిష్కరణ రామిశెట్టి రోశయ్య ఎగరవేశారు. ఈ మహా సభకు అధ్యక్ష వర్గంగా పడకంటి మురళి, పుచ్చకాయ కిషోర్, షేక్ ఫాతిమా బేగం వహించారు. ఈ మహాసభ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా ప్రజలపై పన్నుల బారాలను మోపి విధంగా వ్యవహరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు వెంటనే అమలు పరచాలని, లేనియెడలప్రజల తరపున పోరాటాల నిర్వహిస్తామని మహాసభ సందర్భంగా పిలుపునిచ్చారు. అనంతరం సిపిఎం పార్టీ ఎనిమిదవ పట్టణ మహాసభలో 9 మందితో పట్టణ కమిటీ ఏర్పడింది.పట్టణ కార్యదర్శిగా పడకంటి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.సభ్యులు 1. శీలం నరసింహారావు పాపినేని రామ నరసయ్య పల్లి కంటి వెలసన్.షేక్ ఫాతిమా బేగం పుచ్చకాయల కిషోర్.పల్లపు గోపి షేక్ శుకూర్ఎన్ శ్రీనివాసరావులతో కమిటీని ఏగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్ శీలం నరసింహారావు, పట్టణ కమిటీ సభ్యులు పుచ్చకాయల కిషోర్ పాపినేని రామనర్సయ్య పట్టణ కమిటీ సభ్యులు మడిపల్లి శాఖ కార్యదర్శి అప్పల శ్రీనివాసరావు జక్కుల నాగేశ్వరావు వెంకట రామమ్మ, కాశి న నెమలెయ్య, సిరి వేరు కృష్ణ భోగ్యం వెంకటేశ్వరావు మడిపల్లి శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి

పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం నర్సాపూర్ , నారాయణ పల్లి , ర్యాకల్ దేవ్ పల్లి,రాములపల్లి గ్రామాల్లో,సుల్తానాబాద్ మండలం,కందునూరిపల్లి, సుగ్లంపల్లి గ్రామాలల్లో ఐకేపి, సింగిల్ విండో ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ,ఎలాంటి వడ్ల కటింగ్ లు లేకుండా ధాన్యం కొనుగోలు చేపించే బాధ్యత తనది అన్నారు. ప్రతి గింజకు మద్దతు ధర చెల్లించి వడ్లను కొనుగోలు చేయడం జరుగుతుందని చెప్పారు. సన్నవడ్లు వేసుకోమని చెప్పి రైతులను దివాలా తీయించింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ఆయన విమర్శించారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయడం జరిగిందని వివరించారు. అలాగే, సన్న వడ్లకు క్వింటాలుకు రూ.5 వందల చొప్పున బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఎన్ని క్వింటాళ్ల సన్నవడ్లు అమ్మితే రైతులకు పరిమితి లేకుండా క్వింటాల్ కు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.నాణ్యమైన నిర్ణీత తేమతో కూడిన వడ్లను తీసుకువచ్చే బాధ్యత రైతులదని అన్నారు. సెంటర్లలో వడ్లను కాంట వేసిన అనంతరం రైతులు రసీదులు పొంది నిరంధిగా వెళ్లవచ్చని పేర్కొన్నారు. సెంటర్ల ఇన్చార్జిలు ఎలాంటి తేడాలు లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన కోరారు. రైతులకు ఎక్కడ మోసం జరిగినా సహించేది లేదని స్పష్టం చేశారు. గతంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు వడ్ల కటింగ్ల పేరిట రైతులను నిలువునా ముంచారని ఆరోపించారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన అనంతరం అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల గత సంవత్సర కాలంగా వడ్ల కటింగ్ లకు స్థానం లేకుండా చేశామని చెప్పారు. ప్రజల ఆశీర్వాదం తమకు ఉన్నంతకాలం ఇదే పద్ధతిని కొనసాగిస్తామని చెప్పారు. రైతులు యాసంగి పంటను అనురాధ కార్తె లో నార్లు వేసుకోవాలని రైతులకు సూచించారు. అలా వేసుకోవడం ద్వారా మార్చి ,ఏప్రిల్ నెలలో వచ్చే అకాల వర్షాల వల్ల రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని రైతులకు విజ్ఞప్తి చేస్తూ డిసెంబర్ నెలలోనే నాట్లు వేసుకునే విధంగా నార్లు వెసుకోవాలని రైతులకు సూచించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణా రావు.సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ప్యాకేజి -3 శ్రీరాములపల్లి 1,11 వ వార్డుల్లో (టియుఎఫ్ఐడి సి)41,21,000/- రూపాయల నిధులతో సి.సి రోడ్డు నిర్మాణం కోసం పలు అభివృద్ధి పనులకు స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన చింతకుంట విజయరమణా రావు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్,సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ గాజుల లక్ష్మి రాజమల్లు,మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమత -కృష్ణ,సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినిపల ప్రకాష్ రావు, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్,సింగిల్ విండో చైర్మనులు శ్రీగిరి శ్రీనివాస్,విజయ భాస్కర్ రెడ్డి 1 వ వార్డు కౌన్సిలర్ పసెడ్ల సమత సంపత్, 11 వ వార్డు కౌన్సిలర్ రేవెల్లి తిరుపతి ,సమా రాజేశ్వర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ సుధాకర్ రెడ్డి, సాయిరి మహేందర్, రాములు ,చిలుక సతీష్, వెగలం అబ్బయ్య గౌడ్,లాబు రవి,సంతోష రావు , వెంకటేశ్వరరావు , సంతోష్ రావు,తిరుపతి గౌడ్ , సత్యం , అమ్ముల రమేష్ , వెంకటేష్ , రమేష్,కొండల్ రెడ్డి , శేఖర్,మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..





# యదేచ్చగా చెరువులో నుండి అక్రమంగా మట్టి తరలింపు

చెరువులను చేరబడుతున్న కబ్జాదారులు

హైడ్రా నగరానికే పరిమితమా గ్రామాలకు వచ్చేది ఎప్పుడు

గ్రామాల్లో చెరువుల అక్రమ కట్టడాలను తొలగించేది ఎప్పుడు

ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి : దేవరకొండ :



దేవరకొండ మండలం పడమట పల్లి గ్రామపంచాయతీ పరిధిలో పడమటి ఊరకుంటలో అక్రమంగా మట్టి తవ్వకాలు అక్రమంగా కబ్జాలు చేస్తూ వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ చెరువును పూర్తిగా కనుమరుగు చేసే ప్రయత్నం చేస్తున్న కబ్జా కోరులు.పడమటపల్లి గ్రామంలో సాగునీరు అవసరాల కోసం కొన్ని చెరువులను ఊటకట్టలను గత ప్రభుత్వాలు ఏర్పాటు చేశారు.వాటి కోసం కొంత స్థలాన్ని చెరువు శిఖంగా మార్చారు.గత పాలకులు పలు మార్లు కబ్జాలు చేయాలని చూశారు. కానీ కాలేదు కబ్జా ఎంతవరకు చేశారో తెలియదు కానీ పూర్తిగా చెరువులో మట్టిని అక్రమ మార్గంలో అమ్ముకొని భారీగా దండుకొని సొమ్ము చేసుకున్నారనేది ముమ్మాటికి నిజం అంటున్నారు గ్రామ ప్రజలు. ఊరకుంట చెరువు విస్తీర్ణం 15 ఎకరాల పైన ఉన్న ప్రస్తుతానికి సుమారు ఐదు ఆరు ఎకరాలు మాత్రమే గ్రామ ప్రజలకు కనబడుతుందని మిగతాది కబ్జాదారుల కోరాల్లో చిక్కుకుందని తెలుస్తుంది.ప్రస్తుతానికి ఊరకుంట చెరువు మధ్యలో నిర్మాణ పనులు చేపడుతున్న అలాంటివేమి పట్టించుకోకుండా కొందరు కబ్జా కోరలకు అడ్డు అదుపు లేకుండా వ్యవహరిస్తున్న తీరుని అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుందని చెప్పాలి.రెవెన్యూ ఇరిగేషన్ అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడడం లేదు ఫిర్యాదు చేసిన పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని తీవ్రంగా మండిపడుతున్న గ్రామ ప్రజలు. ఊరకుంట చెరువును మరిన్ని చెరువులను కాపాడని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఊరకుంట చెరువుపై దృష్టి సారించి అక్రమ కట్టడాలపై ఉక్కుపాదం మోపాలని కోరుతున్నారు.

# టి పి సి సి మీడియా అండ్ కమ్యూనికేషన్స్ జిల్లా కన్వీనర్ గా కనుబుద్ధి దేవా

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ గా దుమ్ముగూడెం మండలానికి చెందిన కనుబుద్ధి దేవాను నియమిస్తూ ఆ కమిటీ రాష్ట్ర చైర్మన్ సామ. రామ్మోహన్ రెడ్డి నియామకపు ఉత్తర్వులను ఆదివారం దేవాకు అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కమిటీ చైర్మన్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోదెం. వీరయ్య.. కనుబుద్ధి దేవాను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా దేవా మాట్లాడుతూ తన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను జిల్లావ్యాప్తంగా ప్రతి గడపకు చేరువయ్యేలా ప్రతి గ్రామానికి మండలానికి కో - ఆర్డినేటర్లను నియమిస్తామని, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాలను పాటిస్తామని, జిల్లా మీడియా%ఒ%కమ్యూనికేషన్ కన్వీనర్ గా తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, అనుముల రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రివర్యులు, మల్లు భట్టి విక్రమార్క కి , టిపిసిసి అధ్యక్షులు, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కి , జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వర రావుకి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య కి, మీడియా %ఒ% కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి ,జిల్లా ఎమ్మెల్యేలకు స్టేట్ కన్వీనర్ గీత అయినాలా కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ చింతిరేలా రవికుమార్, దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమాచినేని వినీల్, భద్రాచలం పట్టణ అధ్యక్షులు, పరిమి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా గెలిపిస్తే జిల్లా గ్రంథాలయ భవనానికి కృషి వి.నరేందర్ రెడ్డి.



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

రానున్న ఎమ్మెల్సీ పట్టబద్దుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే జిల్లా గ్రంథాలయానికి శాశ్వత భవన నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ పట్టబద్దుల అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు .జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అంతటి అన్నయ్య గౌడ్ ను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా గ్రంథాలయానికి శాశ్వత భవనం లేక ఇబ్బంది ఉన్న జిల్లాలోని అన్ని గ్రంథాలయాలను ఉద్యోగ నిలయాలుగా మారుస్తానని జిల్లా చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు.. తన ఎమ్మెల్సీ అభ్యర్థిత్వానికి మద్దతు ఇవ్వాలని అన్నయ్య గౌడును నరేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో ఎర్రం శెట్టి మునిందర్, వేముల కిరణ్, శ్యాంసుందర్ రెడ్డి, సత్య గోపాల్ తదితరులున్నారు.

## చిన్న కొండూరు నూతన గ్రామ కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని చిన్న కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా బక్క కిషన్ ప్రధాన కార్యదర్శిగా తీగుళ్ల బాలరాజు ఉపాధ్యక్షులుగా డొప్ప అంజయ్య ఎన్నికయ్యారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు చింతపల్లి వెంకటరెడ్డి, బక్క శ్రీనాథ్, ఉప సర్పంచ్, తిగుల చంద్రయ్య, వార్డ్ మెంబర్లు గడ్డం సత్తి, దోర్నాల శ్రీనివాస్ , గండని నరసింహ, తిగుల శీను, బాలకృష్ణ, తిగులు నరసింహ ,మల్లేశం, స్వామి, అమీర్, గణేష్, సాయి ,శివ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే సునీత రెడ్డి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, నవంబర్ 03:.

మెదక్ జిల్లా. మనోహరాబాద్ మండలం, పోతారం గ్రామంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలను నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పరామర్శించారు. మృతదేహాల వద్ద ఆమె నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సంఘటన ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబ సభ్యులను ఆదుకుంటామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## బీఈడీ చదవడమే పాపమా..?

అభ్యర్థులెక్కువ.. పోస్టులు తక్కువ ఎస్ఏ పోస్టుల్లో 30శాతం నేరుగా భర్తీ
పదోన్నతుల ద్వారా 70శాతం భర్తీ శాపంగా మారిన జీవో-108



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో బీఈడీ అభ్యర్థుల సంఘం జిల్లా నాయకులు ఘంటసాల పెంటయ్య పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా మాట్లాడారు.ఇది వరకు బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్(బీఈడీ) చదివితే టీచర్ ఉద్యోగం పక్కాయని అనుకునేవాళ్లు.కానిప్పుడు నిరుద్యోగం పక్కా అన్నట్టుగా పరిస్థితులున్నాయని అన్నారు. దానికి బీఈడీ చదవడమే అభ్యర్థుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.టీచర్లకు పదోన్నతులు కల్పించే నిబంధనలు వారికి అడ్డుగా నిలుస్తున్నాయి.గతంలో ఎస్జీటీ పోస్టులకు పోటీపడే అవకాశముండటంతో అభ్యర్థులు పెద్ద మొత్తంలో బీఈడీ కోర్సుల్లో చేరారు.కానీ ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఎస్జీటీ పోస్టులను డీఎడ్ వారితోనే భర్తీచేస్తున్నారు.దీంతో 5 లక్షలకు పైగా బీఈడీ అభ్యర్థులకు అన్యాయం జరుగుతుండగా..వారు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు.ప్రభుత్వం మాకు న్యాయం చేయాలని వికారాబాద్ జిల్లా సంఘం నుంచి బిఈడీ అభ్యర్థులు కోరుతున్నారు.ఈ విషయం పై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించకుంటే ఆమరణదీక్షకు దిగుతామన్నారు.ఎలాగంటే..బీఈడీ అభ్యర్థులకు గతంలో సెకండరీ గ్రేడ్ టీచర్(ఎస్జీటీ) పోస్టులకు పోటీపడే అవకాశముండేది.కానిప్పుడు ఎస్జీటీ పోస్టులను కేవలం డీఎడ్ వారితోనే భర్తీచేస్తున్నారు.బీఈడీ అభ్యర్థులు కేవలం స్కూల్ అసిస్టెంట్(ఎస్ఏ) పోస్టులకు మాత్రమే పోటీపడే అవకాశముంది. వీటిలో 70శాతం పోస్టులను పదోన్నతుల ద్వారా నింపుతుండగా,కేవలం 30శాతం పోస్టులనే నేరుగా రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీచేస్తున్నారు.దీంతో ఎస్ఏ పోస్టుల సంఖ్య చాలా పరిమితంగా ఉంటుంది.డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తే ఏ జిల్లాలో తీసుకున్నా క్యాటగిరీవారీగా ఎస్ఏ పోస్టులు 1, 2, 3కు మించడంలేదు. కొన్ని జిల్లాల్లో పలు క్యాటగిరీల్లో స్కూల్ అసిస్టెంట్ పోస్టులే ఉండటంలేదు.ప్రమోషన్ నిష్పత్తిని మార్చాలిఎస్జీటీ పోస్టులను 100శాతం డీఎడ్ వారితో భర్తీచేసినట్టే స్కూల్ అసిస్టెంట్ పోస్టులను వందశాతం బీఎడ్ అభ్యర్థులతోనే నింపాలని అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు. లేదా 20శాతం పోస్టులను పదోన్నతుల ద్వారా నింపి, 80 శాతం పోస్టులను రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీచేయాలని కోరుతున్నారు.డీఎస్సీ-2024లో కేవలం 2,629 ఎస్ఏ పోస్టులను సోషల్‌కు 42వేలు, జీవశాస్త్రం 34వేలు, గణితంకు 28వేల చొప్పున అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఒక్క పోస్టుకు వేలాది మంది పోటీపడుతున్నారు. దీంతో టీచర్ల పదోన్నతుల నిష్పత్తిని మార్చాలని బీఈడీ అభ్యర్థులు డిమాండ్ చేస్తున్నారు.అన్యాయాన్ని సవరించాలిపదోన్నతుల్లో అనుసరిస్తున్న నిష్పత్తితో బీఈడీ అభ్యర్థులకు తీరని అన్యాయం జరుగుతున్నది. ఒక్క పోస్టుకు వేలాది మంది పోటీపడుతున్నారు. కొన్ని జిల్లాల్లో పోస్టుల్లేక వదులుకోవాల్సిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం చొరవ తీసుకుని పదోన్నతుల విధానాన్ని సవరించి వందశాతం ఎస్ఏ పోస్టులను బీఈడీ వారితోనే భర్తీచేయాలి. ఇలా చేస్తేనే 5లక్షల మంది బీఈడీ అభ్యర్థులకు న్యాయం జరుగుతున్నది. పాఠశాల విద్యను బోర్డ్ ఆఫ్ ప్రైమరీ ఎడ్యుకేషన్, బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌గా విభజించాలి. ఘంటసాల పెంటయ్య బీఈడీ అభ్యర్థుల సంఘం జిల్లా నాయకులు

## ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ యూనియన్ అభివృద్ధికి సహకరించాలి



మండల అధ్యక్షుడు రాయపూడి సూరిబాబు

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: దుమ్ముగూడెం మండలంలోని ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ కార్మికులు నెలవారి యూనియన్ సభ్యత్వం కట్టి యూనియన్ అభివృద్ధికి సహకరించాలని దుమ్ముగూడెం మండలం తెలంగాణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ ఫెడరేషన్ అధ్యక్షులు రాయపూడి సూరిబాబు అన్నారు. ఆదివారం ములకపాడు సెంటర్లో ఆయన అధ్యక్షతన యూనియన్ సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భద్రాచలం కు చెందిన మహేంద్ర ఎలక్ట్రికల్ యజమాని సభ్యులకు టూల్ కిట్స్ అందజేసి యూనియన్ అభివృద్ధికి 2116/- రూపాయలను అందజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్క యూనియన్స్ సభ్యుడు లేబర్ ఇన్సూరెన్స్ కలిగి తద్వారా వచ్చే ప్రయోజనాలను లబ్ధి పొందాలని యూనియన్ అధ్యక్షులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బిల్లా పాటి రాజు, జిల్లా కోశాధికారి ముక్కెర రాంబాబు, కార్యవర్గ సభ్యులు నిట్ట అబ్బులు, పూనెం ప్రభాకర్, ముక్కెర పృద్వి, సాంబ, రంజిత్ పుష్పరాజు, రాజు, భద్రం, కమల్, శివ, గోపి, ఎలక్ట్రికల్ సోదరులు అందరు పాల్గొన్నారు.

## ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురైన వారికి ఆర్థిక సాయం అందించిన రామంతాపూర్ గ్రామ ప్రజలు

నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి పెద్దదిక్కుగా నిలిచిన ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రజలు



ప్రజా గొంతుక ప్రతినిధి, డిండి :

ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురి అయిన నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసి పెద్దదిక్కుగా నిలిచిన మన రామ హనుమంతపూర్ ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రజలు డిండి మండలం కందుకూరు గ్రామ సమీపాన రామంతాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులకు రోడ్డు ప్రమాదం జరిగింది అదే గ్రామానికి చెందిన యువకులు ప్రమాదం జరిగినటువంటి చోటు నుండి ఉటావుటిన అంబులెన్స్ లో దేవరకొండ ఆస్పత్రికి తీసుకువెళ్లారు దేవరకొండ హాస్పిటల్ లో చికిత్స అందిస్తుండగా వారి పరిస్థితి విషమంగా ఉండడంతో డాక్టర్ సలహా మేరకు హైదరాబాద్ తీసుకెళ్లారు హైదరాబాద్ హాస్పిటల్ లో వారికి వైద్యం నిర్వహిస్తుండగా వైద్య ఖర్చుల మేరకు సుమారు 10 లక్షల రూపాయల వరకు ఖర్చు అవ్వడం జరుగుతుందని డాక్టర్ చెప్పడం వలన ఈ విషయాన్ని రహమంతపూర్ గ్రామానికి చెందిన మన రామహనుమంతపూర్ ఫౌండేషన్ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ ప్రజలను ఆర్థిక సహాయం కోరారు ఇట్టి సహాయ సహకారానికి గ్రామ ప్రజలు కుల మత భేదాభిప్రాయం లేకుండా పెద్ద మనసుతో ముందుకొచ్చి గ్రామ ప్రజల సహకారంతో సుమారు 80000 వేల రూపాయలు ఎలిమినేటి కార్తీక్ ఎలిమినేటి రాకేష్ ఎలిమినేటి యాదగిరి కి అందజేశారు.ఈ సహాయానికి సహకరించిన రహమంతపూర్ గ్రామ ప్రజలకు మన రామహనుమంతపూర్ ఫౌండేషన్ సభ్యులకు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మిత్రునికి కష్టంలో తోడుగా నిలిచిన మిత్రబృందం



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామానికి సంబందించిన ఆనగంటి శివాజీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు, ఆ విషయం తెలుసుకున్న 2009 -2010 10%ష్ట్ర% బ్యాచ్ మిత్రులు అతనికి అండగా ఉన్నామని ఒక 14000 రూపాయలు ఇచ్చి,నీ ప్రతీ కష్టంలో నీ మిత్ర బృందం తోడుగా ఉంటుంది అని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బర్రె నరేందర్,గుడ్డేటి జ్యోతిబాస్, ఊదరి శేఖర్,బోయ రాజేష్, బర్రె సాయి,బోయ భాష,బోయ సైదులు, పల్లె నరేష్, అంతటి జగన్, అంతటి కార్తిక్, కడగంచి మహేష్, వెలిజాల కార్తిక్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్ ఐ మధును మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ సంఘం నాయకులు.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..




గుర్రంపోడు మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన పసుపులేటి మధును ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్లో మండల గౌడ సంఘం నాయకులు గాలి కొండలు గౌడ్, మండల గౌడ సంఘం అధ్యక్షులు ఐతగోని వెంకటేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి రావుల సైదులు(ఆర్.ఎస్) గౌడ్, మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గుర్రంపోడు గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల సైదులు గౌడ్, ప్రధాన కార్యదర్శి వడ్డెగోని రాంబాబు గౌడ్,చిట్ల విఘ్నేష్ గౌడ్,కప్పల సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత అయ్యప్ప సేవ సంఘం ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి హాలియా నవంబర్ :03



నల్లగొండ జిల్లా, నాగార్జునసాగర్ నియోజకవర్గం,హాలియా పట్టణం లో సీతారామచంద్ర స్వామి, సహిత" అఖిల భారత అయ్యప్ప సేవా సంఘంగత శమిత తెలంగాణఅన్న సమారాధన అన్నదానం భక్తాంజనేయ స్వామి దేవసానం నందు అఖిల భారతఅయ్యప్ప సేవ సంఘం ఆధ్వర్యం లో శనివారం (2-11-2024) నుండి 41 రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు, ఇట్టి కార్యకామాన్ని మన్య శ్రీ అఖండ నిష్టాపరులు శ్రీ శ్రీ శ్రీ అరుణ్ గురుస్వామిదివ్య ఆశిషుల తో మోహన్ రావు గురు స్వామి అయ్యప్ప స్వాములఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.అయ్యప్పలు,ఆంజనేయ స్వాములు ఈ అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# నవంబర్ 7న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే జాతీయ సెమినార్ ను విజయవంతం చేయాలి

ఎం సిపిఐ యు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న
సూర్యాపేట జిల్లా కార్యదర్శి షేక్ నజీర్



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (ఐక్య) రివల్యూషనరి మార్క్సిస్టు పార్టీ ఆఫ్ ఇండియా ఆద్వర్యంలో ఏర్పడ్డ కమ్యూనిస్టు కో–ఆర్డినేషన్ కమిటీ సమావేశం లు నవంబర్ 5,6,7 తేదీలలో హైదరాబాద్ బాగ్ లింగం పల్లి ఓంకార్ భవన్ లో జరుగుతున్న సందర్భంగా అక్టోబర్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా నవంబర్ 7న సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాదులోలిప్రస్తుత రాజకీయ పరిస్థితులు – మతోన్మాద కార్పోరేట్ శక్తుల ప్రమాదం – వామపక్ష కమ్యూనిస్టు శక్తుల కర్తవ్యం అనే అంశంపై జరిగేజాతీయ సెమినార్ ను విజయవంతం చేయాలని యంసిపిఐ (యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వరికుప్పల వెంకన్న జిల్లా కార్యదర్శి షేక్ నజీర్ పిలుపు నిచ్చారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కమిటీ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ సెమినార్ గోడ పత్రిక ను జిల్లా కేంద్రంలోని బి.ఎన్.రెడ్డి విగ్రహం వద్ద ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం లో కమ్యూనిస్టు పార్టీ లు ఐక్యంగా లేక పోవటం వలన దేశ ప్రజలు ఆర్దికంగా, సామాజికంగా, రాజకీయంగా, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో తీవ్ర అణిచివేత కు గురై పేదరికం, నిరుద్యోగం, అసమానతలు తీవ్రంగా పెరుగుతున్న తీరు ఆందోళన కలిగిస్తోందని ఆవేదన వ్యక్తంచేశారు. వీటికి మరింత ఆజ్యం పోసినట్టుగా కేంద్రం లో అదికారంలో ఉన్న మైనారిటీ బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలపై యుద్ధం చేస్తున్నది అని దేశం లో 80'/, ఉన్న హిందూ ప్రజలపై జి యస్ టి పేరుతో, రైల్వే రంగం ప్రైవేటీకరణ పేరుతో, యల్ ఐ సి, రక్షణ రంగం, విమాన యానం,ఓడ రేవులు, చివరి కి యుద్ధ రంగంలో వాడుతున్న పరికారాలను కూడా కార్పోరేట్ సంపన్న వర్గాల కు ఆదాని, అంబానీ లకు అప్పచెప్పి, 78 సంవత్సరాల కాలం నుంచి ఉన్న విదేశాంగ విధానాన్ని కూడా దెబ్బ కొట్టేందుకు కూడా వెనుకాడడం లేదు అని అందులో బాగంగా నే ఆదాని ఏరో అండ్ డిఫెన్స్ కంపెనీ హెర్మస్ 900 అనే డ్రోన్లను ఇజ్రాయెల్ కు సరపరా చేస్తు ఈ బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రభుత్వంగా మారుతున్నది. ఈ కార్పొరేట్ వర్గాల దోపిడీ యదేచ్ఛగా సాగేందుకు ఫాసిస్టు విధానాలను అనుసరించిప్రజా పోరాటాల ను ఉద్యమాలను అణిచి వేస్తున్నది అని దీనికి ప్రజా పక్ష పార్టీలు అయిన కమ్యూనిస్టు పార్టీ లు తగిన ఐక్య కార్యాచరణ తో ముందుకు వెళ్ళుటకు యంసిపిఐ(యు)– ఆర్ యం పి ఐ ల ఆద్వర్యంలో కమ్యూనిస్టు కోఆర్డినేషన్ కమిటీ జాతీయ సెమినార్ అక్టోబర్ విప్లవ వార్షికోత్సవ స్పూర్తితో నవంబర్ 7 వ తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే ఈ సెమినార్ కు వామపక్ష మేదావులు, విద్యావంతులు, ప్రజాతంత్ర వాదులు,యువతవిద్యార్థి, కార్మిక సకల వర్గాలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఏపూరి సోమన్న, జిల్లా కమిటీ సభ్యులు లింగంపల్లి రాజు, షబ్బీర్ లలిత, స్వప్న, మంగమ్మ, వైభవ్, తదితరులు పాల్గొన్నారు

# రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది :: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు నవంబర్ 3: రైతులు పండించిన ప్రతి వడ్ల గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందనీ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి,గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం ములుగు జిల్లా, కేంద్రము లోని పాల్ సబ్ పల్లి రోడ్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 1000 ఎంటి గోదాంను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పొరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., పిఏస్ సి ఎస్ చైర్మన్ సత్తి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రవిచందర్ లతొ కలసి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి వడ్ల గింజలను ప్రభుత్వం కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు. ములుగు ప్రాంతంలో చాలా మంది రైతులు ఎక్కువ ధాన్యాన్ని పండించడం జరుగుతుందని , పండించిన పంటను దృష్టిలో ఉంచుకొని ములుగు ప్రాంతంలో ఎక్కువ సంఖ్యలో గోదాం లు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. రైస్ మిల్లర్లు, పిఎసిఎస్ కేంద్రాలు సమన్వయంతో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి, రైతులకు మేలు చేసే విధంగా చూడాలని అన్నారు. ములుగు ప్రాంతంలో ధాన్యం రావడానికి కొంత ఆలస్యం అవుతున్నప్పటికీ అధికారులు పకడ్బందీ ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని సూచించారు.రాబోయే రోజుల్లో ములుగు ప్రాంతంలో అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏకకాలంలో ప్రారంభించడం జరుగుతుందని , త్వరలోనే రైతులకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.అదేవిధంగా ఎక్కడైతే గోదాం నిర్మాణం అవసరం ఉంటుందో రైతులు జిల్లా కలెక్టర్ కు తెలియజేయాలని పేర్కొన్నారు. ములుగు ప్రాంతంలో ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా రైతులకు ఉపయోగ పడే పనులను చేసే దిశగా చూడాలని, చెక్ డ్యాం ల నిర్మాణం వంటి పనులు చేయాలని అన్నారు. వీటి కోసం దాదాపు రాష్ట్రం వ్యాప్తంగా 1370 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. ఐటీడీఏ నుంచి 50 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని, పంచాయతీ రాజ్ విభాగం నుంచి సీసీ రోడ్స్ నిర్మాణం వంటి పనులు గుర్తించడం జరిగిందని తెలిపారు.ఉపాధి హామీ పనులపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపెట్టాలని , గ్రామాలలోని ఉపాధి హామీ కూలీలకు పని దినాలు కల్పించడంతోపాటు , పనులు అందరికీ ఉపయోగ పడే విధంగా ఉండే విధంగా చూసుకోవాలని, చేసే ప్రతి పని అందరికీ ఉపయోగకరంగా ఉండాలని, పనుల విషయం లో నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పథకం కూలీల జీవన ప్రమాణాలను పెంపొందించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు చేపడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డి సి ఓ సర్దార్ సింగ్, పి ఎస్ సి ఎస్ వైస్ చైర్మెన్ రాజు, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బాదం ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ ఉర్దూఘర్ అండ్ షాదీ ఖానా లో జరిగే టీజేఏ రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలి

సూర్యాపేట జిల్లా తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ సైదా
ప్రజా గొంతుక న్యూస్, హుజూర్నగర్:



సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ఉర్దూఘర్ అండ్ షాదీ ఖానా నందు సోమవారం ఉదయం 11.30 గంటలకు తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ (టీజేఏ) రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో టీజేఏ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు కమిటీ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా తెలంగాణ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ సైదా పిలుపునిచ్చారు.ప్రధానంగా అక్రిడిటేషన్ కార్డుల నియమ నిబంధనల కోసం ప్రభుత్వం అన్ని గుర్తింపు పొందిన జర్నలిస్ట్ సంఘాల అభిప్రాయాలు కోరింది అందులో టీజేఏ కూడా ఉంది కాబట్టి మీరు అందరూ తమ అభిప్రాయాలు సమావేశంలో వెల్లడించవచ్చు. జర్నలిస్టు మిత్రుల అభిప్రాయాలు కూడా రాష్ట్ర అక్రిడిటేషన్ కమిటీకి పంపించడం జరుగుతుంది. టీజేఏ తరపున జర్నలిస్ట్ సొసైటీలు,ఇండ్ల స్థలాలపై, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుందని తెలిపారు

## సూర్యాపేట పట్టణ పర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్,
సూర్యాపేట:



సూర్యాపేట పట్టణ పర్టి లైజర్స్, పెస్టిసైడ్స్%ు% సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యూ హొటల్ లో 2024–26 వరకు 2 సంవత్సరములకు గాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పోతు భాస్కర్, ఉప్పల ఆనంద్ అధ్యక్షులుగా మొరిశెట్టి యోగి ప్రధాన కార్యదర్శిగా శ్రీకాకొళ్ళ పు రామకృష్ణ కోశాధికారిగా ఉప్పల రమేష్ తో పాటు మిగతా సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ పర్టి లైజర్స్ పెస్టిసైడ్స్ %ు% సీడ్స్ డీలర్లు పబ్బా ప్రకాష్ మిరియాల రామమూర్తి ఉప్పల ప్రవీణ్ ,ఉప్పల శ్రవణ్ కుమార్ ఉప్పల రవి, బద్దం వెంకటరెడ్డి ప్రభాకర్ రెడ్డి ,మాడుగుల రుక్మాధర్, మంచి కంటి రామమూర్తి, కర్నాటి నారాయణరావు,మిర్యాల నాగరాజు తదితర డీలర్లు పాల్గొన్నారు.

# దేవలమ్మ నాగవరంలో సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

ప్రజా గొంతుకు న్యూస్/ చౌటుప్పల్





యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం లోని దేవలమ్మ నాగవరం గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మరియు కార్యకర్తలు సీఎం రిలీఫ్ అండ్ చెక్కులు పంపిణీ చేశారు. గట్టు వెంకటేశం తండ్రి పెద్ద రామచంద్రం కు 12 వేల రూపాయలు మరియు బొమ్మ గీత తండ్రి ముత్తయ్య కు 12 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెకులు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జక్క సుధాకర్ రెడ్డి ఉపాధ్యక్షులు వడ్డేపల్లి బుచ్చయ్య కొండ గణేష్ ప్రధాన కార్యదర్శి పందుల నాగేష్ గౌడ్ కోశాధికారి బొమ్మ తిరుమలేశ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి చీమర్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 5 న హైదరాబాదులో జరుగు ఆటో కార్మికుల మహాధర్నాకు కదలిరండి

సూర్యాపేట జిల్లా ఆటో కార్మికుల సంఘం అధ్యక్షులు కుర్రి సైదులు
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ఆటో కార్మికుల సమస్యలపై నవంబర్ 5 న హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద రాష్ట్రవ్యాప్తంగా జరుగు ఆటో కార్మికుల మహా ధర్నా కు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికులు కదలిరావాలని జిల్లా ఆటో కార్మికుల యూనియన్ అధ్యక్షులు కుర్రీ సైదులు తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మొదటగా మహిళలకు ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టడంతో ఆటోలపై జీవనోపాధి పొందుతున్న లక్షలమంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు జీవనోపాధికి 12 వేలు ఇస్తామని 9 నెలలు గడుస్తున్న ఇంతవరకు అమలు చేయలేదన్నారు. మన హక్కులు సాధించుకొనుటకు జరుగు మహాధర్నాని విజయవంత ము చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారన్న అధ్యక్షతన ఈ మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి షేక్ అహ్మద్, పట్టణ అధ్యక్షులు ఖుషి వెంకన్న తదితరులు పాల్గొన్నారు..

# శ్రీ సాయి శ్రీనివాస హాస్పిటల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్ద లింగయ్య, మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి శ్రీనివాస హాస్పిటల్ సేవలను సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పెరిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్ద లింగయ్య, సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్ లు కోరారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సాయి శ్రీనివాస హాస్పిటల్ను డాక్టర్ సతీష్ వర్మతో కలసి వారు ప్రారంభించి మాట్లాడారు. శ్రీ సాయి శ్రీనివాస ఆసుపత్రిలో జనరల్ ఫిజీషియన్ సేవలతో పాటు ఎమర్జెన్సీ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. నాణ్యమైన వైద్యంతో 24 గంటలు అందుబాటులో ఉండే వైద్యులచే అన్ని రకాల వ్యాధులకు సరైన వైద్యం అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో మద్ద నర్సయ్య, మడి పడగ నాగేంద్రబాబు, రామగిరి నగేష్, ఎస్కే భాషా మియా, పటాన్ నబీ ఖాన్, రామగిరి నరసింహ రావు తదితరులు ఉన్నారు.

# నేడే జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రమాణ స్వీకారం విజయవంతం చేయండి.

మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా.



మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా చిలుముల సుహాసిని రెడ్డిని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమించడం జరిగింది. ప్రమాణ స్వీకార కార్యక్రమం మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో సోమవారం రోజున ఉదయం 11 గంటలకు ఉంటుందని శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా తెలిపారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు, పెద్ద ఎత్తున పాల్గొని ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా పార్టీ శ్రేణులకు, పిలుపునిచ్చారు.

# పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది:: మంత్రి సీతక్క

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.




ములుగు నవంబర్ 3: జిల్లా కేంద్రము లోని, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలిక హాస్టల్ ను మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., గ్రంథాలయ చైర్మన్ రవి చందర్ లతో కలసి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ,16 సంవత్సరాల తర్వాత పాఠశాల, వసతి గృహాలలో ఉండే విద్యార్థుల కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, ఏడు సంవత్సరాల తర్వాత పిల్లలకు అందించే డైట్ చార్జీలను కూడా 40% పెంచడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి లభిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో పేదింటి బిడ్డలు వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే వారి దృష్టిలో ఉంచుకొని డైట్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని, విద్యా ర్థులకు మంచి విద్యను అందించాలని ఉద్దేశంతో, ఇంటర్నేషనల్ స్థాయి లో ఒకే చోట అందరి విద్యార్థులకు విద్యను అందించే దిశగా ప్రభుత్వం కార్యచరణ రూపొందిస్తుందని పేర్కొన్నారు.ప్రతి కుటుంబంలో విద్యా వేత్తలు ఉంటే కుటుంబం, గ్రామం, సమాజం అభివృద్ధి బాటలో ముందుకెళ్తుందని తెలిపారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు జీవితంలో ఉన్నత ఆశయాలను వారి కుటుంబ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చుకునే లక్ష్యంతో ముందుకెళ్లాలని అన్నారు. వసతి గృహాలలో ఉండే విద్యార్థులు అనేక విజయాలను సాధిస్తూ, ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నా రని, అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత లక్ష్యాలను చేదించాలని మంత్రి సీతక్క, స్థానిక మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు పోరిక బలరాం నాయక్ మేము వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించామని విద్యార్థులకు గుర్తు చేశారు. వసతి గృహాలలో ఉండి విద్యను అభ్యసించే వారికి ఎన్నో అపోహలు ఉంటాయని, కేవలం పేదవారు మాత్రమే వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసిస్తారు కావచ్చు అనే ఒక అనుమానంతో ఉంటారని, కానీ నిజానికి వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే విద్యార్థులకు ఎన్నో విషయాలు అర్థం చేసుకునే స్థాయి ఉంటుందని దాదాపు 500 మంది విద్యార్థులతో కలిసి ఉండటం వారితో, వారి కుటుంబ పరిస్థితులను వారి యొక్క గ్రామాల పరిస్థితిలను చర్చించుకోవడం పట్ల సమాజంపై అవగాహన కూడా పెరుగుతుందని, ప్రతి విద్యార్థి దశలో వసతి గృహంలో ఉన్న రోజులు మరుపురాని రోజులుగా ఉంటాయని పేర్కొన్నారు.పెరిగిన డైట్ చార్జీలతో విద్యార్థులకు పోషకాహారం అందించాల్సిన బాధ్యత టీచర్లకు, హాస్టల్ సిబ్బందికి ఉందని గుర్తు చేసారు.మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మాట్లాడుతూ, తాను కూడా వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించా నని, వసతి గృహాలలో ఉండే సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని జీవిత ఆశయాలను నెరవేర్చు కోవడం కోసం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. స్థానిక మంత్రి ధనసరి అనసూయ సీతక్క అసెంబ్లీ సమావేశాలలో విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని మెస్ చార్జీలను కాస్మోటిక్ చార్జీలను పెంచాలని మాట్లాడడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పట్ల వారి యొక్క విద్య సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు.వసతి గృహాలలో ఉంటూ విద్యను అభ్యసించే విద్యార్థులు జీవిత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని , వసతి గృహాలలో ఉండే విద్యార్థులు ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నత లక్ష్యాలను కూడా సాధిస్తున్నారని అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థినీలు స్నానం చేయడానికి వేడి నీటి సౌకర్యం లేదని మంత్రి, ఎంపీ దృష్టి కి తీసుకెళ్లగా త్వరలో జిల్లా లోని వసతి గృహాల్లో వేడి నీటి సరఫరా చేయడం కొరకు సోలార్ వాటర్ సిస్టమ్ ను ఏర్పాటు చేయడానికి ఎం పి, ఎం ఎల్ ఏ నిధుల ద్వారా సమకూరుస్తమని మంత్రి, ఎం పి విద్యార్థినీ లకు హామీ ఇచ్చారు.విద్యార్థినులతో కలసి మంత్రి, ఎంపి, కలక్టర్ మధ్యహ్నం భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, ప్రిన్సిపాల్ నర్మదా, తహసిల్దార్ విజయ భాస్కర్, ఎం పి డి ఓ రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బిసి ల రాజ్యాధికారం కోసం ఉద్యమిస్తాం


డిసిఎంఎస్ మాజి చైర్మన్ వట్టె జానయ్య యాదవ్

మిర్యాలగూడ బీసీ గర్జన కు తరలి వెళ్లిన నాయకులు




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ రాష్ట్రములో 50% నుండి 60% వున్న బిసిలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అన్యాయానికి గురవుతున్నారని డిసిఎంఎస్ మాజి చైర్మన్ వట్టె జానయ్య యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంఎల్ సి తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా మిర్యాలగూడ లో జరుగుతున్న బిసి గర్జన సభకు సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి వెయ్యిమందితో వట్టె జానయ్య యాదవ్ ఆధ్వర్యంలో బయలుదేరి జిల్లా కేంద్రం లో భారీ ర్యాలీ నిర్వహించారు. మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలో మహాత్మా జ్యోతి రావు పూలె విగ్రహం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో పదేళ్ల బిఆర్ ఎస్ పాలనలో బిసిల రిజర్వేషన్ లను 33% నుండి 23% కు తగ్గించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎఐసిసి నాయకులు రాహుల్ గాంధీ ఇచ్చిన హామి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బిసిలకు జనాభా ప్రాతిపదికన 42% రిజర్వేషన్ లు పెంచాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ నియామకాలలో ఇడబ్ల్యు ఎస్ కోటాను రద్దు చేయాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన జివో 29 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. డెబ్బై సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో బిసిలు అనేక రంగాలలో దగా పడినారని అన్నారు. తెలంగాణ ఏర్పాటు కోసం అనేకమంది బిసి నాయకులు ప్రాణ త్యాగం చేశారని, వారిని స్ఫూర్తిగా తీసుకొని బిసిల రాజ్యాధికార సాధన కోసం బిసి సంఘాలతో కలిసి ఉద్యమిస్తామని చెప్పారు. రాబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రములో బిసిలకు రాజ్యాధికారం సాధిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అన్నెపర్తి రాజేష్, కుంభం నాగరాజు, మీర్ అక్బర్, మాజీ సర్పంచ్ మల్లయ్య, ముక్కాల సుమన్, లింగస్వామి, వల్లాల సైదులు, ఆవుల అంజయ్య యాదవ్, కరుణాకర్, పగిళ్ల శరత్, శోభన్ గౌడ్, శ్రీకాంత్, లింగాల సైదులు, దోసకాయల ఫణి నాయుడు, బొమ్మగాని సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన:ఎంపీ రవిచంద్ర



ప్రజా గొంతుక డెస్క్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నూతన వధూవరులు డాక్టర్ నికితారెడ్డి -డాక్టర్ అవినాష్ రెడ్డిలకు తన ఆశీస్సులు అందజేశారు.రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ ఛైర్మన్ జంగా రాఘవరెడ్డి-సుజాతల చిన్న కూతురు నికితారెడ్డి పెళ్లి అవినాష్ రెడ్డితో హన్మకొండ మడికొండలోని సత్యసాయి కన్వెన్షన్ హాలులో ఆదివారం ఘనంగా జరిగింది.ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై అక్షింతలు వేసి,పుష్పగుచ్ఛమిచ్చి నూతన వధూవరులను ఆశీర్వదించారు.వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి , మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# ప్రజా గొంతుక-“ కవి శీర్షిక”



### “బాల శతకం”

రామ రామ రామ రాజీవ లోచనా
ధీర వీర శూర దాన శీల
రాక్షస సంహార ధర్మ రూప
తేజ నన్ను తట్టి ముందు నడుపు మయ్య!


నాదు జీవన యాత్ర నందున
గన్న సత్య వాక్కు లేమో
సరిగ దెల్ప పలుక దలచి
నేను పలికితి శతకము
ఆట వెలది యందు అందము అలరగ

పాత కాల మందు పల్లెల యందున
పాప భీతి నీతి ప్రేమ దయము
అన్నియు మెండుగ చూడ యయ్యె
గాద! వినుము బాల నీవు వినయ శీల

పల్లెల యందు కూడ బాగుగా చదివి
దూర దేశ ములకు తరలి
నేడు తల్లి తండ్రియు ముదము
తోడ ఉండిరి
వినుము బాల నీవు వినయ శీల

(గుబ్బ బాలస్వామి), కవి, కాకతీయ యూనివర్సిటీ, మాజీ కెమిస్ట్రీ ప్రొఫెసర్

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ
## ఆర్థిక సహాయం అందించిన జంగిటి విద్యనాథ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం, చిన్న రామచర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్త, గ్రామ యూత్ అధ్యక్షుడు రామగళ్ళ సంతోష్ అనారోగ్యంతో మృతిచెందగా వారి ఇంటికి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు జంగిటివిద్యనాథ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెళ్లి అతని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. ఆధైర్య పడవద్దని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి నారాయణ రెడ్డి, జిల్లా మహిళా ఉపాధ్యకురాలు పిన్నింటి కావ్య శ్రీ బాపురెడ్డి, చిన్నరామన్ చెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మ కర్ణాకర్ రెడ్డి,మండల యూత్ నాయకుడు ఎద్దు హరీష్, బోయిని కొండస్వామి, గుర్రపు బాలరాజు,దిడీగా రమేష్, జ్యోతి భాస్కర్, ఉప అధ్యక్షులు బెజగాం నరేష్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షులు మనుపటి నర్సిములు, గ్రామ మహిళా అధ్యక్షురాలు గుల్ల పల్లి ఊర్మిళ, జనగామ జిల్లా కళాకారులు కళ్లెం శైలజ, నూనెముంతలా బాపూగౌడ్, కసాల నరసింహ చారీ, మంగంపల్లి శ్రీనివాస్, కసాల కర్ణాకర్, కంత్రి యాదయ్య, గాదెపాక వెంకటనర్సయ్య, యవల్ల బాలరాజు, గ్రామస్తులు రామగళ్ల ఎల్లయ్య, గాదెపాక లక్ష్మయ, కంత్రి మల్లేష్, యవల్ల అంజనకుమార్, తుర్కపల్లి భాను, కంత్రి అనిల్ కళ్లెం నవీన్, చింతల కర్ణాకర్, మండల యువజన నాయకులు కళ్లెం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల కమిటీ ఎన్నిక




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంమంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బచ్చన్నపేట మండల ఎమ్మెస్పీ ఎమ్మార్పీఎస్ మండల కమిటినీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు బచ్చన్నపేట ఎమ్మార్పీఎస్ మండల కమిటీఅధ్యక్షులుగా శ్రీపతి ప్రశాంత్ మాదిగ,ప్రధాన కార్యదర్శికొమ్ము రమేష్ మాదిగ ఉపాధ్యక్షులు,చెల్లపురం శ్రీకాంత్ మాదిగ,బచ్చన్నపేట ఎమ్మెస్పీ మండల కమిటీఅధ్యక్షులుగా వేచరేణి వెంకటేష్ మాదిగఅధికార ప్రతినిధికర్రె శ్రీనివాస్ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా శ్రీపతి యాదగిరి మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షులు వేచారని వెంకటేష్ మాదిగ మరియు శ్రీపతి ప్రశాంత్ మాదిగలు మాట్లాడుతూ మా ఎన్నికలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపితే కృష్ణ మాదిగ నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని వర్గీకరణ అమలుపరిచే వరకు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఎ లాంటి నిర్ణయాలు తీసుకున్న తమ ముందుండి ఉద్యమాన్ని నడిపిస్తామని తెలిపారు.